www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 162 ఆదివారం, మార్చి 08, 2026 , పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400





## లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత

130 మంది మావోయిస్టులు లొంగుబాటు

గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్

### శాంతియుత వాతావరణమమే
# శ్రీరామరక్ష

**హైదరాబాద్,మార్చి 7 :** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్

మిగతా2లో...

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం

ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ,మార్చి 7 :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మిగతా2లో...

## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు



**అమరావతి,మార్చి 7 :** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయ భాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను

మిగతా2లో...

# మహిళల రక్షణ... సమాజం బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్




**హైదరాబాద్,మార్చి 7 :** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల

మిగతా2లో...

## నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

- అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు అనిత, అచ్చన్న



2లో

### వ్యవసాయ యాంత్రీకరణకు
## సబ్సిడీ నిధులు

- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,మార్చి 7 :** వచ్చే ఆర్థిక సంవత్స రం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధా నాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో

మిగతా2లో...

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



2లో

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు




**కరీంనగర్,మార్చి 7 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయా ంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాల రావు పల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు,

మిగతా2లో...

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,మార్చి 7 :** ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచే యాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు,

మిగతా2లో...

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్?2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

## • మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,మార్చి 7 :** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం నాడు బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ ఓ ల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్ గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నా యి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్స రానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నా యి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎం లను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

## దానం , కడియంలపై తీర్పు రిజర్వ్



**హైదరాబాద్,మార్చి 7 :** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

# 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గడువు ముగిసిపో యిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు.

ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు. డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభు త్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్య వంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతినే అవమానిస్తారా ?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో ఆపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

# కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయ భాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ది పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2. 50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రా ముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

# శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

(మొదటి పేజీ తరువాయి)

అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

# నేడు ఇంద్రకీలాద్రిలో మహాకుంభాభిషేకం

**విజయవాడ,మార్చి 7 2026 :** మహా కుంభాభిషేకం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి అచ్చెన్నాయుడు శనివారం దర్శించు కున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు దేవస్థానం అధికారులు. అమ్మవారి దర్శనానంతరం కంచి కామకోటి పీఠాధిపతులను హోం మంత్రి అనిత కలిశారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారిని ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరదని తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహా కుంభాభిషేకం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈరోజు, రేపు అంతరాలయ దర్శనం నిలిపివేస్తారని అన్నారు. ప్రతి 12 ఏళ్లకు వచ్చే ఈ మహా కుంభాభిషేకం మహోత్సవాన్ని వీక్షించేందుకు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండోరోజుకు చేరుకున్నాయి. రేపు (ఆదివారం) ఉదయం 9:34 గంటలకు ప్రధాన ఘట్టమైన కుంభాభిషేకం జరుగనుంది. మహో త్సవాల్లో భాగంగా కంచి పీఠాధిపతి శంకర జయేంద్ర సరస్వతి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



**హైదరాబాద్,మార్చి 7 :** మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్దిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ములుగు (వెంకటాపూర్) జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవి పేట అమరావతి విద్యాలయంలో శనివారం ముందస్తు వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర, వారి సాధికారత , విద్య యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థినులకు వివరించారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తోటి ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. నేటి బాలికలే రేపటి ఆదర్శ మహిళలు.ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ముల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత,ఉపాధ్యాయులు జేరిపోతుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 07( పీపుల్స్ న్యూస్)** గుర్రంపేట గ్రామపంచాయతీ చెందిన బానోతు సారయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది సారయ్య ఇన్సూరెన్స్ సంస్థలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు పాలసీ కలిగి ఉండడంతో ఆయన కుటుంబానికి కుటుంబానికి సంస్థ నుంచి మంజూరైన రూపాయలు 601800 చెక్కును శనివారం స్థానిక గ్రామ సర్పంచ్ కోడూరు రవి, ఉప సర్పంచ్ దామరొప్పుల సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సమస్త డీజీఎం గంగుల సతీష్ , వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్ , ములుగు బ్రాంచ్ మేనేజర్ కుమార్, డి ఓ లు రాజు, జయమ్మ , రజిత , మల్లికార్జున్ , నారాయణ , రాజేందర్ , రాజేందర్ , ఎస్ ఓ లు ఐలయ్య , రాజారాం , సుజాత, మమత, రాజ ప్రమీల, మనోహర్ , సదానందం , ఎగ్జిక్యూటివ్ మేనేజర్స్, శ్రీకాంత్, కార్తీక్, గణేష్, నగేష్, భాస్కర్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# మహిళా జర్నలిస్టుగా రాణిస్తున్న ఇందిరా దేవి

**మహిళా శక్తికి అద్దం పడుతున్న వైనం**
**మహిళల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా**
**మహిళా పాత్రికేయురాలు ఇందిరా దేవి పై ప్రత్యేక కథనం**






**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లావెంకటాపూర్ మండలం, లక్ష్మీందేవిపేట గ్రామానికి చెందిన పెండ్యాల ఇందిరా దేవి మహిళా జర్నలిస్టుగా రాణిస్తుంది. గత 20 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో ఆమె పని చేస్తూ సామాజిక బాధ్యత నిర్వర్తిస్తుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కథనం..., ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన లక్ష్మీదేవి పేట గ్రామంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు నిలవై ఉన్నారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మహిళా జర్నలిస్టు గా ఇందిరా దేవి పని చేయడం మహిళా లోకానికే గర్వకారణంగా పలువురు పేర్కొంటున్నారు. వార్త, ఇండియా న్యూస్ టుడే, నేటి ధాత్రి, ప్రజాతంత్ర, డిడి 9 వార్త దినపత్రికల్లో ములుగు జిల్లా ప్రతినిధిగా పనిచేసిన ఇందిరా దేవి ప్రస్తుతం ఆదాబ్ హైదరాబాద్ లో ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. మహిళా జర్నలిస్టు అయినప్పటికీ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అటు ప్రభుత్వానికి, ఇటు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ఆమె తీవ్రంగా కృషి చేస్తున్నారు. తెలుగు దినపత్రికకు చెందిన ధైర్యవంతమైన మహిళా పాత్రికేయురాలు సమాజంలో మహిళల సాధికారత, న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తూ వార్తా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను, కుంభకోణాలను విడిచిపెట్టకుండా విశ్లేషణాత్మకంగా, లోతుగా పరిశీలించి విచారణ జరిపి అట్టి వార్తను ప్రచురించడం ఆమె నిబద్ధతకు అద్దశీ పడుతుంది.ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ప్రముఖులు, మహిళలు సమాజంలో జరుగుతున్న సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చేలా పనిచేస్తున్న మహిళా పాత్రికేయులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో ఇందిరా దేవి పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు.మహిళల అంతర్జాతీయ దినోత్సవం రోజున మహిళా శక్తిని ప్రతిబింబించేలా, పాత్రికేయ రంగంలో ముందంజలో నిలుస్తున్న ఇందిరా దేవి నీ పలువురు అభినందిస్తున్నారు.

# గిరి పుత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సర్వర్ అహమ్మద్

**వృత్తి ఉపాధ్యాయుడు.. ప్రవృత్తి సామాజిక సేవ ...**
**గిరిజన గుడాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయుడు**
**పప్కాపురంలో పాఠశాల నెలకొల్పిన విద్యావేత్త**
**ఓ చేత బోధన మరో చేత ఉపాధ్యాయుల సమస్యలపై**
**ప్రజల్లో చైతన్యం నింపుతున్న టీచర్ ...**
**సర్వర్ ను వరించిన పలు అవార్డులు...**
**సెప్టెంబర్ 2026 లో పదవి విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు**
**కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు**
**సమాజ సేవకే తన జీవితం అంకితం**
**కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో గ్రామీణ గ్రంథాలయం**
**తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి. సర్వర్ అహ్మద్**










**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మండలంలోని నర్సింగా పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ అనేక అవార్డులకు ఎంపికయ్యారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాక ప్రజల్లో సామాజిక చైతన్యం నింపుతూ గిరిజనులు, పేద ప్రజల అభ్యున్నతికి దోహద పడుతున్నారు. మొదటినుంచి సామాజిక స్పృహ కలిగి అనేక అవార్డులను అందుకున్నారు.తన బావ స్వర్గీయ గోరెమియ సార్ ప్రేరణ స్ఫూర్తితో ఎదిగిన సర్వర్ తన విద్యాభ్యాసము ఘనపురం పాఠశాలలో 10వ తరగతి వరకు పూర్తి చేశారు. తర్వాత ఇంటర్మీడియట్ ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి, టిటిసి మెదక్ జిల్లాలో పూర్తి చేయడం జరిగింది. చిన్నతనంలోనే వైద్య వృత్తిని ఎంచుకొని అందులో నిష్ణాతులైన ఆయన బాబా నర్సింగ్ హోమ్ పేరుతో లక్ష్మీదేవి పేటలో ఆసుపత్రి నెలకొల్పి వేలాది మందికి వైద్య సేవలు అందించారు. తదనంతరం పది సంవత్సరాలు పాత్రికేయునిగా పనిచేసే సమాజంలో ప్రజలను చైతన్యపరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన తర్వాత గిరిజనగూడాలలో వెలుగులు నింపారు.2010 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి మొట్టమొదటిగా ఏటూరు నాగారం మండలంలోని పప్కాపురం గ్రామంలో ఉపాధ్యాయుడి గా నియమితులయ్యారు. అక్కడి నుండి విద్యార్థులు వ్యవసాయ పనులకు, కూలి పనులకు, వెళ్లేవారు అలాంటి తరుణంలో సర్వర్ అహ్మద్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామంలోని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం తో ఎంతో కృషి చేశారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విద్య యొక్క అవశ్యకతను వివరిస్తూ పాఠశాలలో 100% పిల్లలను బడిలో చేర్పించేలా కృషి చేశారు. అలాగే పాఠశాలకు స్థలం లేనందున గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులను సమావేశపరిచి రెండు ఎకరాల స్థలాన్ని పాఠశాలకు ఇప్పించేలా కృషి చేసి చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాబోధన నిర్వహించడం జరిగింది. పాఠశాలలో డ్రాప్ అవుట్ లేకపోవడం ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడంతో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఈ పాఠశాల మోడల్ స్కూల్ గా ఎంపికైంది. దీంతో మండలంలోని పాప్కాపురం పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు రావడం అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి తో పాటు ఐటిడిఏ,పి ఓ ,జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి సర్వర్ అహ్మద్ ను అభినందించారు. అంతేకాకుండా సర్వర్ అహ్మద్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్( టి టి యు )భూపాలపల్లి , ములుగు జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తున్నారు.

కలాం ఫౌండేషన్ ద్వారా.....
గ్రామస్తుల లో సామాజిక చైతన్యం....

సర్వర్ అహ్మద్ 16 సంవత్సరాలలో ఉపాధ్యాయ వృత్తితో విద్యార్థులను ఉత్తములు గా తీర్చిదిద్దడమే కాకుండా పాప్కాపురం గ్రామస్తులకు, యువజన సంఘాలకు,ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇప్పించడం జరిగింది. అలాగే మహిళా సంఘాలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు ఇప్పించడం జరిగింది. పాప్కపురం గ్రామాలలోని వివిధ సంఘాలను చైతన్య పరిచి గుత్తి కోయ గిరిజనుల జీవన విధానంపై పరిశోధనలు చేపట్టారు .గుత్తి కోయ అడవులు కాల్చడం, చెట్లు నరకడం, వన్య మృగాలను చంపడం వద్దని వారికి అవగాహన కల్పించారు .అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా కొమరం భీమ్ నగర్ గా నామకరణం చేసి విద్యార్థులకు ఒక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విద్యార్థులను ఉన్నత చదువులను ప్రోత్సహించారు. 100% మద్యపానం నిషేధం గ్రామంగా తీర్చిదిద్దారు. వరించిన పలు అవార్డులు.... సర్వర్ అహ్మద్ కు చేస్తున్న సామాజిక సేవను గుర్తించిన ప్రభుత్వం జూన్ 2 ,2015 లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 10116 రూపాయలు నగదు ఇచ్చి శాలువల తో జిల్లా స్థాయి అధికారులు సన్మానించారు . అంతేకాకుండా రాష్ట్ర ,జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు.2019-20 సంవత్సరం గాను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని యునిస్కో ఇంటర్నేషనల్ ఎక్సెన్స్ అవార్డును అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సర్వర్ అహ్మద్ కు కేంద్ర హోం శాఖ మంత్రి కిషన్ రెడ్డి , తెలంగాణ జల వనరుల కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ రావు, మాజీ ఎమ్మెల్సీ చుక్క రామయ్య చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు ఉపాధ్యాయ సంఘాలు, ఆయా యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఆకాంక్షిస్తున్నాయి.

# గ్రామ పరిపాలన పై అవగాహన కలిగి ఉండాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్):**గ్రామ పరిపాలన పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు వార్డు సభ్యులకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో మంత్రి సీతక్క నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం శనివారం వెంకటాపూర్ మండలం లక్ష్మి దేవి పేట గ్రామము లో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 17 లక్షల 50 వేల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలను 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు.అదే గ్రామానికి చెందిన పూసల యాదమ్మ కుమారస్వామి గారి ఇందిరమ్మ ఇంటి కి గృహప్రవేశం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై ప్రజాప్రతినిధులకు నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ సమావేశాలలో తరచూ పాల్గొంటూ తమ వార్డు సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. గతంలో ప్రతి గ్రామంలో శ్రమదానం అనే కార్యక్రమాన్ని నిర్వహించుకునే వాళ్లమని గుర్తు చేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అవసరమైనప్పుడు ప్రజాప్రతినిధులు తమ వార్డులతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, శ్రమదానం వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిలా ప్రజాప్రతినిధులు పనిచేస్తూ ముందుకు పోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ, యం పి ఓ, సర్పంచ్ లు బొమ్మ కంటి వంశవతి రమేష్, బాషబోయిన పోషాలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో 'క్లీన్ అండ్ గ్రీన్' తనిఖీలు

**సర్పంచ్ కాకులమర్రి శ్రీలత**





**ములుగు ( ఏటూరునాగారం) జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్ )**ఏటూరునాగారాన్ని ఆదర్శవంతమైన మరియు స్వచ్ఛమైన పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.దుకాణదారులకు రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు!సర్పంచ్ స్వయంగా ప్రతి దుకాణాన్ని సందర్శించి, వ్యాపారులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. "మీ వ్యాపార స్థలం ముందే కాదు, రోడ్డుపై కూడా చెత్త లేకుండా చూడటం మీ బాధ్యత" అని స్పష్టం చేశారు.డస్ట్ బిన్లు తప్పనిసరిగా వాడాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.అనంతరం డ్రైనేజీల పరిశీలన సిబ్బందికి దిశానిర్దేశం గ్రామంలోని అంతర్గత మరియు ప్రధాన డ్రైనేజీ కాలువలను సర్పంచ్ నిశితంగా పరిశీలించారు. ఎక్కడైనా నీరు నిలిచి ఉన్నా లేదా చెత్త పేరుకుపోయినా వెంటనే స్పందించి క్లీన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలు సాఫీగా ప్రవహించేలా చూడటం వల్ల దోమల నివారణ మరియు ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.

## వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్: బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు



**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్)** భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీస్పడీసీఎల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయని తెలిపారు. ప్రధానంగా వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవు తుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యతని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పట్టుబడిన బారి అవినీతి అనకొండ.

**గజ్వేల్ తహసీల్దార్ అక్రమాస్తుల గుట్టురట్టు...**
**ఏసీబీ సోదాల్లో రూ.4 కోట్ల ఆస్తుల గుర్తింపు.**




**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మార్చి 7 (పీపుల్స్ న్యూస్)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల తహసీల్దార్ కామటం శ్రవణ్ కుమార్ అక్రమాస్తుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన పక్కా సమాచారంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం ఆయన నివాసాలు మరియు అనుబంధ ప్రాంతాల్లో మెరుపు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ప్రభుత్వ అంచనా ప్రకారం సుమారు రూ.4 కోట్లకు పైగా విలువైన ఆస్తులు బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. కరీంనగర్‌కు చెందిన శ్రవణ్ కుమార్ తన ఉద్యోగ కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ పద్ధతుల్లో భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ ప్రాథమికంగా నిర్ధారించింది. కరీంనగర్‌లోని ఆయన నివాసంతో పాటు మరో రెండు ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో వివిధ రకాల స్థిరాస్తులు, నగదు, బంగారం మరియు వాహనాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.వెలుగుచూసిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి: కరీంనగర్ పట్టణంలో రెండు ఇళ్ళు, ఆరు ఫ్లాట్లతో కూడిన ఒక అపార్ట్‌మెంట్, నాలుగు ఖాళీ ప్లాట్లు గుర్తించారు. వీటి ప్రభుత్వ విలువ సుమారు రూ.2.47 కోట్లు.నగదు, బంగారం: రూ.11.90 లక్షల నగదు, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.వాహనాలు: సుమారు రూ.30 లక్షల విలువైన ఒక ఫోర్ వీలర్, రూ.1.60 లక్షల విలువైన రెండు ద్విచక్ర వాహనాలు గుర్తించారు.ఇతర ఆస్తులు: సుమారు రూ.15.66 లక్షల విలువైన గృహోపకరణాలు ఉన్నట్లు ఏసీబీ తెలిపింది.ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ ప్రభుత్వ అంచనాల కంటే మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.అక్రమంగా ఆస్తులు సంపాదించినందుకు గాను తహసీల్దార్ శ్రవణ్ కుమార్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు వెలికితీయడానికి అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.ఇదిలా ఉండగా, ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తామని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## దళితులు చైర్ పర్సన్ గా ఉండొద్దనే కుట్రలు

**ఎస్సీ, ఎస్టీ, బిసి బిడ్డల ఆస్తుల లాక్కొని ప్రకాష్ చారి కోట్లు సంపాదించాడు : ప్రభావతి కౌన్సిలర్.**
**గడ్డపోతారం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిపై వివాదం**
**తనకు అన్యాయం జరిగిందంటూ కౌన్సిలర్ ప్రభావతి ఆరోపణలు.**



**జిన్నారం : మార్చి 7 (పీపుల్స్ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవి విషయంలో వివాదం చెలరేగింది. బీఆర్ఎస్ తరఫున చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఉన్న తనకు అన్యాయం జరిగిందని మున్సిపల్ కౌన్సిలర్ నీరుడి ప్రభావతి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం గడ్డపోతారంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల అనంతరం చైర్‌పర్సన్ పదవి తమకే ఇస్తామని పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకుడు బాల్‌రెడ్డి తదితరులు కూడా ఇదే విషయాన్ని చెప్పారని పేర్కొన్నారు.తాను గతంలో రెండు సార్లు గడ్డపోతారం సర్పంచ్‌గా పనిచేసి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నప్పటికీ, ఒక దళిత మహిళ తన స్వగ్రామంలో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడాన్ని ఓర్వలేక మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి కుట్రలు పన్ని తనకు పదవి రాకుండా చేశారని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల్లో తమపై క్రాస్ ఓటింగ్ జరిగినప్పటికీ ప్రజల మద్దతుతో విజయం సాధించామని ప్రభావతి పేర్కొన్నారు. ఆయన కుమారుడు ఎన్నికల్లో ఓడిపోవడానికి తామే కారణమని ప్రకాష్ చారి చేస్తున్న ప్రచారం అబద్ధం అన్నారు. ప్రకాశ్ చారికి ధైర్యం ఉంటే గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పచ్చి బట్టలతో ప్రమాణం చేయాలని, తాను కూడా అదే విధంగా ప్రమాణం చేయడానికి సిద్ధమని సవాల్ విసిరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన భూములను అక్రమంగా ఆక్రమించి వందల కోట్ల రూపాయలు సంపాదించాడని ఆరోపించారు.తన రాజకీయ భవిష్యత్తుకు తాము అడ్డుగా మారతామనే భయంతోనే చైర్‌పర్సన్ పదవి దక్కకుండా కుట్రలు చేశారని ప్రభావతి శ్రీనివాస్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

## లక్ష్మీదేవి పేటలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**(లక్ష్మీదేవి పేట)ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 07 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో శనివారం నూతన రామాలయ నిర్మాణానికి సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ దంపతులు భూమి పూజ కార్యక్రమాన్నీ నిర్వహించారు. వేద పండితుడు గోవర్ధన శాస్త్రి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ మాట్లాడారు. గ్రామంలో ఆలయం నిర్మించుకోవాలనేది ఇక్కడి ప్రజల దశాబ్దాల కళ అని దానిని నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. ఈరోజుతో ఆలయ నిర్మాణానికి తొలి బీజం పడిందని, అందరి సహకారంతో ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు సీతక్క సహకారంతో పాటు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. శ్రీరాముని ఆలయ నిర్మాణానికి ముందుకు రావడంతో భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి పూజ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ









కమిటీ చైర్మన్ ఎంబటి సదయ్య, ఉప సర్పంచ్ కొండ తిరుపతి తో పాటు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడమే ప్రతి బిజెపి కార్యకర్త ప్రధమ కర్తవ్యం

**బిజెపి కార్యకర్తల శిక్షణ తరగతులు**

**నేలకొండపల్లి /ఖమ్మం /మార్చి07( పీపుల్స్ న్యూస్ ):**ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్వహించిన 'పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమంలో పాల్గొని, మన మార్గదర్శకులు, మహనీయులు పండిట్ జీకి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ -2026"లో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలకు చెందిన అంకితభావం గల కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 16 సంవత్సరాల పాటు సంస్థాగత కార్యదర్శిగా పనిచేసిన కాలంలో, ప్రతి కార్యకర్తను సైద్ధాంతికం



గా దృఢంగా, క్రమశిక్షణతో మరియు మాతృభూమి సేవకు సంపూర్ణ అంకితభావంతో ఎలా తీర్చిదిద్దారో కార్యకర్తలకు విస్తృతంగా వివరించారు బలమైన సంస్థ అనేది కేవలం నాయకత్వంతోనే కాకుండా,సరైన శిక్షణ,నిబద్ధత కలిగిన కార్యకర్తలతోనే నిర్మితమవుతుందని ఆయన గట్టిగా విశ్వసించారు.మన పార్టీ ప్రధాన సిద్ధాంతమైన 'ఏకాత్మ మానవ దర్శన్' యొక్క శాశ్వత ప్రాసంగికతను నేను పునరుద్ఘాటించాను. ఇదే సిద్ధాంతం నేటికీ మన పార్టీ దార్శనికతకు, లక్ష్యాలకు అఖండ మార్గదర్శకంగా కొనసాగుతోంది.ఈరోజు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, 'స్వదేశీ', ఆత్మనిర్భర్ భారత్' సంకల్పాల ద్వారా పండిట్ జీ స్ఫూర్తినే మనం ముందుకు తీసుకెళున్నాము.తద్వారా భారతదేశ స్వావలంబనను బలోపేతం చేయడమే కాకుండా, మన భారతీయ నాగరికతా విలువలను సైతం సగర్వంగా కాపాడుకుంటున్నాము.పండిట్ జీ ఆశయా లనులోతుగా ఆకళింపు చేసుకుని, వాటిని ఆచరణలో పెడుతూ.. మాతృభూమి సేవలో అంకితభావంతో పనిచేసి బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడమే ప్రతి బిజెపి కార్య కర్త ప్రథమ కర్తవ్యం మరియు మనందరి సమిష్టి బాధ్యత అన్నారు.

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా దేవాలయ కరపత్రాల విడుదల

**-- మార్చి 25న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు**

**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్)** :కూకట్‌పల్లి ప్రాంతంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచేలా శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విడుదల చేశారు. ఈ కార్యక్రమం స్థానిక భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. కూకట్‌పల్లి 7వ ఫేస్‌లో నిర్మితమైన శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమం ఈ నెల 25-03-2026 తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో భక్తులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా



రూపొందించిన కరపత్రాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాకుండా ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. భక్తుల సహకారంతో దేవాలయ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతిష్ఠాపన మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నేత, జీహెచ్ఎంసీ బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, కేపీ బ్రాహ్మణ సంఘాల సమాఖ్య నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. దేవాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటికే నిర్వాహకులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తి భావం నిండిన ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట

**మహాలక్ష్మి నుంచి మహిళా శక్తి వరకు పథకాల అమలు**
**-- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ఎ. మదన్ మోహన్**

**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్)** :తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ఎ. మదన్ మోహన్ ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి రోజువారీ జీవితానికి ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. అలాగే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడం ద్వారా కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలు



అప్పగించి వారికి ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అదేవిధంగా మరో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను కూడా మహిళా సంఘాలకే అప్పగించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు పెద్ద మొత్తంలో వడ్డీ లేని రుణాలు అందించడం, సౌర విద్యుత్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాకు ఒక్కటి చొప్పున పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించే కార్యక్రమం చేపట్టడం మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ, ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇవ్వడం వంటి అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే మైనారిటీ మహిళలకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా బలపడే దిశగా ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మదన్ మోహన్ పేర్కొన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడుతారో అక్కడ దేవతలు పూజింపబడుతారన్న భావనతో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

**-- రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులతో ఐక్యత సందేశం**



**బాలానగర్ మార్చి 08 (పీపుల్స్ న్యూస్)** :మల్కాజ్గిరి కమీషనరేట్ పరిధిలో బాలానగర్ పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి 262, 264 డివిజన్లలోని మల్లికార్జున కాలనీలో ప్రధాన రోడ్డుపై శుక్రవారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. స్థానికంగా ఉన్న డైమండ్ హౌస్ హోల్‌సేల్ కిరాణా షాప్ యజమానులు సాబీర్ బాయ్, ఆసిఫ్ బాయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఇఫ్తార్ విందును ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రోజంతా పాటించిన ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మతపరమైన ఆచారాలను పాటిస్తూ సామరస్య వాతావరణంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర సహకారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించ డంలో ఇలాంటి ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్ని మతాల ప్రజలు కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సామాజిక బంధాలు మరింత బలపడతాయని అన్నారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు దండుగుల యాదగిరి, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, 262 డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, షకీల్ బాయ్, సద్దాం బాయ్, షైనీషా బాయ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే 262, 264 డివిజన్ల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఆతిథ్యం అందించారు. ఈ కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పండుగలకు దూరంగా ఉండే పోలీసులకు ఈ హోలీ వేడుకలు మంచి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్.**









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 7 (పీపుల్స్ న్యూస్) :** ఎప్పుడూ బందోబస్తులు, డ్యూటీలంటూ బిజీగా ఉంటూ.. పండుగలకు దూరంగా ఉండే పోలీసులకు ఈ హోలీ వేడుకలు మంచి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ నగర పోలీసుల ఆధ్వర్యంలో రంగుల పండుగ హోలీ వేడుకలు శనివారం పేట్లబురుజులోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై పోలీసు అధికారులు, సిబ్బందికి.. అలాగే వారి కుటుంబ సభ్యులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ఎంత ఆనందంగా, ఎంత ఉత్సాహంగా జరుపుకుంటామో.. డ్యూటీలో కూడా అంతే ఉత్సాహం చూపిస్తూ.. హైదరాబాద్ సిటీ పోలీస్ కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. ప్రజల రక్షణ కోసం పూర్తి నిబద్ధతతో పని చేయాలని పిలునిచ్చారు. ఈ వేడుకల్లో హోదాలు, తారతమ్యాలను పక్కనబెట్టి ఉన్నతాధికారులు సైతం కిందిస్థాయి సిబ్బందితో కలిసి ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకుంటూ పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధికారులు, సిబ్బంది అంతా ఒకే కుటుంబంలా కలిసిపోయి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అత్యంత ఆహ్లాదకరంగా సాగిన ఈ వేడుకలు పోలీసుల మధ్య ఉన్న ఐక్యతను, సోదరభావాన్ని చాటిచెప్పాయి. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో, విధి నిర్వహణలో, పండుగల బందోబస్తుల్లో తీరికలేకుండా గడిపే పోలీసులకు మానసిక ఉల్లాసాన్ని అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. నగర పోలీస్ కమిషనరేట్ చరిత్రలో హోలీ వేడుకలను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ వేడుకల్లో జాయింట్ సీపీ నార్త్ రేంజ్ శ్వేత, , డీసీపీలు కె.కిరణ్ ప్రభాకర్, రక్షితా కృష్ణా మూర్తి, శిల్పవల్లి, చైతన్య కుమార్, కాజల్, ఆర్.వెంకటేశ్వర్లు, జి.చంద్రమోహన్, ఎస్. శ్రీనివాస్, లావణ్యా నాయక్, కె.వెంకట లక్ష్మి, .అరవింద్ బాబు, ఎ.రమణా రెడ్డి తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం..



**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**









**పటాన్ చెరు, మార్చి 7 (పీపుల్స్ న్యూస్) :** జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం వార్డు కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహెచ్ఎల్ చౌరస్తా నుండి రుద్రారం గ్రామ శివారు వరకు చేపడుతున్న పనుల్లో భూములు, ఇల్లు, దుకాణ సముదాయాలు నష్టపోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం చేస్తామని.. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జాతీయ రహదారి విస్తరణలో రెండు వైపులా 100 ఫీట్ల చొప్పున రహదారి నిర్మాణం చేపడుతున్నారని.. ఇదే విధానం రుద్రారంలో అమలు అయితే ప్రజలు విలువైన ఆస్తులు కోల్పోయే దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రహదారి విస్తరణలో రుద్రాయ పరిధిలో మొత్తం 78 ఆస్తులకు విగాథం కలుగుతోందని తెలిపారు.ప్రజల విజ్ఞప్తి మేరకు 50 లేదా 60 ఫీట్ల వరకే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారంతో పాటు.. స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామని జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ తెలిపారు. దీంతో పాటు ఆస్తులు కోల్పోతున్న బాధితులకు గ్రామంలో మరో చోట స్థలాలు కేటాయించేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆర్డీవో పాండు తెలిపారు. ఈ అంశంలో గ్రామస్తులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే జిఎంఆర్ భరోసా అందించారు. రహదారి విస్తరణల జాప్యం పైన ఎమ్మెల్యే ఆగ్రహం..జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన మేరకు జరగడం లేదని.. వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్థానిక అధికారుల సహకారం తీసు కోవడంతో పాటు.. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పాండు, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత. జాతీయ రహదారుల సంస్థ ఈఈ ప్రకాష్ డిఈ రామకృష్ణ, విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, తాసిల్దార్ హరిబాబు, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, రుద్రారం కౌన్సిలర్లు పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాం



**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.**





**పటాన్ చెరు, మార్చి 7 (పీపుల్స్ న్యూస్) :** నియోజకవర్గంలోని దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెంలో గల శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం లో పాల్గొన్నారు. భవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ... బాధితులకు అప్పగింత.








**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 7 (పీపుల్స్ న్యూస్) :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సాంకేతికత సహాయంతో గుర్తించి బాధితులకు తిరిగి అందజేయడంలో జీడిమెట్ల పోలీసులు విజయవంతమయ్యారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 50 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి శనివారం ఆయా యజమానులకు జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సెల్ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగమైందని, అందులో వ్యక్తిగత సమాచారం, ముఖ్యమైన జ్ఞాపకాలు ఉండటంతో ఫోన్ పోగొట్టుకున్నప్పుడు బాధితులు ఆందోళనకు గురవుతారని తెలిపారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు వివరించారు.ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో ఆ ఫోన్ను ఇతరులు దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడమే కాకుండా, సాంకేతికత సహాయంతో గుర్తించి తిరిగి బాధితులకు అందజేయడం సాధ్యమవుతుందని తెలిపారు.పోయిందనుకున్న తమ మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరటి పండ్లు.. రోజూ తినాలని చెబుతున్న నిపుణులు..




చాలా మంది ఆహారంగా తీసుకునే పండ్లల్లో అరటిపండ్లు కూడా ఒకటి. ఇవి తినడానికి సౌకర్యంగా ఉండడంతో పాటు అనేక పోషకాలతో నిండి ఉంటాయి. అరటిపండ్లు చాలా తక్కువ ధరలో విరివిగా లభిస్తూ ఉంటాయి. అరటిపండ్లల్లో శరీరానికి అవసరమయ్యే ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ బి6, ఫోలేట్ వంటి అనేక పోషకాలు ఉంటాయి.చాలా మంది ఆహారంగా తీసుకునే పండ్లల్లో అరటిపండ్లు కూడా ఒకటి. ఇవి తినడానికి సౌకర్యంగా ఉండడంతో పాటు అనేక పోషకాలతో నిండి ఉంటాయి. అరటిపండ్లు చాలా తక్కువ ధరలో విరివిగా లభిస్తూ ఉంటాయి. అరటిపండ్లల్లో శరీరానికి అవసరమయ్యే ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ బి6, ఫోలేట్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. అలాగే వీటిలో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. అరటిపండ్లను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మానసిక స్థితి సరిగ్గా ఉంటుంది. వ్యాయామం చేసిన తరువాత శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అరటిపండ్లను తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. వీటితో పాటు అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.రక్తపోటు అదుపులో ఉండేందుకు..

అరటిపండ్లల్లో పొటాషియం ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు స్థాయిలు అదుపులో ఉంటాయి. ఆరోగ్యకరమైన గుండె పనితీరుకు పొటాషియంను తీసుకోవడం చాలా అవసరం. మధ్యస్థంగా ఉండే అరటిపండులో 422.4 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. గుండె ప్రమాదాలకు కారణమయ్యే రక్తపోటును తగ్గించడంలో అరటిపండు ఎంతో సహాయపడుతుంది. అరటిపండ్లల్లో మెగ్నీషియం కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. మెగ్నీషియం అనేక శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తుంది. గుండెలోని విద్యుత్ ప్రేరణలను నియంత్రించడంలో సహాయపడే ఎలక్ట్రోలైట్ గా పని చేస్తుంది. గుండె స్థిరమైన, క్రమబద్ధమైన హృదయ స్పందలను నిర్వహించడానికి మెగ్నీషియం ఎంతో అవసరం. రక్తపోటును తగ్గించడంలో మెగ్నీషియం ఎంతో సహాయపడుతుంది. అరటిపండ్లను తీసుకోవడం వల్ల తగినంత మెగ్నీషియం లభిస్తుంది. దీంతో రక్తపోటు అదుపులో ఉండడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది.కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గేందుకు..అరటిపండ్లల్లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడం వల్ల ధమనుల్లో ఫలకాలు ఏర్పడకుండా ఉంటాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు గుండెపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. అరటిపండులో విటమిన్ బి6 ఉంటుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ ల ప్రమాదాన్ని పెంచే హోమోసిస్టీన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక అరటిపండ్లల్లో విటమిన్ సి తో పాటు ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ విధంగా అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయని అల్పాహారంగా లేదా స్నాక్ గా కూడా అరటిపండును తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# దొరవాణి కుంట లో
# దొరలా అక్రమ రోడ్డు

- అదే కుంట మట్టి తవ్వి రోడ్ నిర్మాణం.
- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్..!?
- బడా నేత పేరు చెప్పి నిర్మాణం..?






**జిన్నారం : మార్చి 7 (పీపుల్స్ న్యూస్)**

జల కలతో తొనికిస లాడల్సిన చెరువు,కుంటలు అక్రమార్కుల చేతిలో కబ్జాకు గురై విలవిలలాడుతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో ఉన్న దొరవాణి కుంట పరిస్థితి చూస్తే... కబ్జా రాయుళ్ళు ఎలా రెచ్చిపోతున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణగా ఉంది. మంగంపేట లోని సర్వే నంబర్ 36 లో ఉన్న విశాలమైన దొరవాణి చెరువు ఉంది. ఓ వ్యక్తి ఆయన పొలం కు వెళ్లేందుకు ఏకంగా చెరువునే పూడ్చి రోడ్డు వేసిన ఘటన కలకలం రేపుతుంది. సదరు వ్యక్తి ఏమాత్రం చట్టాలపై భయం, స్థానిక ప్రజలంటే లెక్కలేనితనంగా వ్యవహరిస్తూ ఓ బడా లీడర్ పేరు చెప్పి దొర బాబులా దొరవాణి కుంటలో రోడ్డు వేయడం అత్యంత దారుణమని ప్రజలు ఆక్షేపిస్తున్నారు.





**అదే కుంట మట్టిని తవ్వి రహదారి.**

మంగంపేట గ్రామ పరిధిలో సర్వే నంబర్ 36లో విస్తీర్ణంగా ఉన్న దొరవాణి కుంట అవతల వైపు వెళ్లేందుకు సదరు వ్యక్తి భిన్నంగా ఆలోచించి మొదట కుంట లోపల ఉన్న మట్టిని తవ్వి దానితోనే రహదారిగా మార్చాడు. అనంతరం దానిపై ఎర్ర మట్టి వేసి దొరబాబు లాగా ఆయన పొలానికి వెళ్లేందుకు రాస్తా రెడీ చేసు కున్నాడు.చెరువును పూడ్చి రహదారి వేసిన దృశ్యాలు చూసిన గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి చెందిన చెరువును ఇలా యథేచ్ఛగా ఆక్రమించడం వల్ల భవిష్యత్తులో నీటి నిల్వలు తగ్గిపోవడంతో పాటు పరిసర ప్రాంతాల భూగర్భ జలాలపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు వెంటనే స్పందించి చర్యలకు దిగాలన్నారు. ఈ ఘటనపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టి సారించి చెరువు భూమిని కాపాడాలని, అక్రమంగా రోడ్డు వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.చెరువులు, కుంటలు ప్రకృతి ప్రసాదించిన నీటి వనరులు కావడంతో వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## అమెరికాను దెబ్బ తీసిన ఇరాన్
## రూ. 2 వేల కోట్ల రాడార్ సిస్టమ్ ధ్వంసం



**న్యూయార్క్, మార్చి 7:** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం 8వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై విరుచుకుపడుతున్నాయి. మిస్సైల్స్ దాడులతో చుక్కలు చూపిస్తున్నాయి. అయినా కూడా ఇరాన్ ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలకు గట్టి సమాధానం చెబుతోంది. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా ఎయిర్ బేస్‌లు ఉన్న అరబ్ దేశాలపై కూడా మిస్సైల్స్, డ్రోన్స్‌తో దాడులు చేస్తోంది. ఇరాన్ దాడుల కారణంగా అరబ్ దేశాలు తీవ్ర నష్టాలపాలవుతున్నాయి .అమెరికాకు ఊహించని దెబ్బ..ఇరాన్ తన శత్రుదేశం అమెరికాకు ఊహించని షాక్ ఇచ్చింది. జోర్డాన్‌లోని అత్యంత ఖరీదైన రాడార్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. యూఎస్ థాడ్ డిఫెన్స్ సిస్టమ్.. ఏఎన్ టీపీవై 2 రాడార్ అండ్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్‌ను ఉపయోగిస్తోంది. ఈ రాడార్ సిస్టమ్ ధర 300 మిలియన్ డాలర్లు. మన ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే 2,758 కోట్ల రూపాయలు. ఏఎన్ టీపీవై 2 రాడార్ అండ్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్ జోర్డాన్‌లోని మువాఫక్ సల్తీ ఎయిర్ బేస్‌లో ఉంది.యుద్ధం మొదలైన తొలి రోజుల్లోనే ఇరాన్ దాడుల్లో ఏఎన్ టీపీవై 2 రాడార్ అండ్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయింది. ఈ విషయాన్ని అమెరికా తాజాగా, అధికారికంగా ధ్రువీకరించింది. ఫౌండేషన్ ఫర్ డిఫెన్స్ ఆఫ్ డెమోక్రసీస్ థింక్ టాంక్ డైరెక్టర్ రయాన్ బ్రోబ్స్ట్ స్పందిస్తూ.. 'ఇరాన్ ఫిబ్రవరి 28వ తేదీన, మార్చి 3వ తేదీన జోర్డాన్‌పై దాడులు చేసింది. ఈ దాడుల్ని అడ్డుకోవటానికి ప్రయత్నించినప్పటికి లాభం లేకుండాపోయింది. ఇరాన్ దాడుల్లో ఏఎన్ టీపీవై 2 రాడార్ అండ్ సపోర్ట్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయింది. అయితే, అమెరికాతో పాటు దాని భాగస్వాముల దగ్గర ఇటువంటి రాడార్ సిస్టమ్‌లు ఇంకా చాలా ఉన్నాయి. ఒకదాన్ని కోల్పోవటం వల్ల పెద్ద నష్టం ఏమీ ఉండదు' అని అన్నారు.

## ఇకపై దాడులు చేయం. గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ అధ్యక్షుడు

**టెహ్రాన్:** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమా పణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆదేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది.ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపై కూడా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపారు.లొంగిపోయే ప్రసక్తే లేద ంపొరుగుదేశాలప దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొం గదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, ఇరాన్ తమ దేశాన్ని కాపాడుకుంటుందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించినప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా భారీగానే ఉన్నట్టు చెబుతున్నారు.

## ఐఐఎం కోల్‌కతా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్‌గా మామిడాల జగదీశ్ కుమార్



**న్యూఢిల్లీ/తిప్పర్తి, మార్చి 6:** తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మాజీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్ ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్), కోల్‌కతా గవర్నర్ల బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన నియామకానికి శుక్రవారం ఆమోదం తెలిపారు. ఆయన ఈ పదవిలో నాలుగేళ్ల పాటు లేదా 70 ఏళ్ల వయసు (ఏది ముందైతే అది) వచ్చే వరకు కొనసాగనున్నారు. జగదీశ్ కుమార్ 2022- 2025 వరకు యూజీసీ చైర్మన్‌గా పనిచేసి ఎన్నో సంస్కరణలు తెచ్చారు. అంతకు ముందు 2016- 2022 వరకు ఢిల్లీలోని జవహార్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) వైస్ చాన్సలర్‌గా పని చేశారు. విద్యా రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. ఐఐఎంలలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ (బీఓజీ) అనేది అత్యున్నత నిర్ణయాధికార సంస్థ. ఇందులో విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. కాగా, ఈ ప్రకటనతో జగదీశ్ కుమార్ స్వగ్రామం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం మామిడాలలో సంబరాలు మొదలయ్యాయి.

## హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం





**న్యూఢిల్లీ, మార్చి 6:** హెచ్-1 బీ వీసా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. యూఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసె స్(యూఎస్‌సీఐఎస్) గురువారం వీసా రిజిస్ట్రేషన్ల పోర్టల్‌ను అందుబాటులో ఉంచింది. మార్చి 19 వరకూ ఈ ప్రక్రియ కొనసాగనుంది. హెచ్-1బీ వీసా నూతన నిబంధనలు అమలులోకి వచ్చిన తరువాత తొలిసారిగా రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. కంపెనీలు అమెరికా బయట నుంచి తెచ్చుకోవాలనుకుంటున్న నిపుణుల దరఖాస్తు, ఎంపికైతే లక్ష డాలర్లు చెల్లించాలన్నది తొలి నూతన నిబంధన. అలాగే లాటరీ పద్ధతిలోనూ మార్పులు తెచ్చారు. ఎక్కువ జీతం తీసుకునే నిపుణులకు లాటరీలో అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఇది ప్రధానంగా కన్సల్టెంట్లపై ప్రతికూల ప్రభావం చూపిస్తే... సీనియర్ పొజిషన్లలోకి వృత్తి నిపుణులను తీసుకునే కంపెనీలకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రతి రిజిస్ట్రేషన్‌కూ 215 డాలర్లను కంపెనీలు చెల్లించాలి. హెచ్-1బీ వీసాలకు తీవ్రమైన పోటీ ఉంది. ఏడాదికి కేవలం 85,000 వీసాలు మాత్రమే జారీ అవుతాయి. 20 వేల వీసాలను అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన వారికి కేటాయిస్తారు.






## నిర్మాణం మున్సిపాలిటీ పరిధి..
## పర్మిషన్ గ్రామ పంచాయతీ..! ?

- బామన కుంట లో మట్టి తవ్వింది ఎవరు..?
- అధికారులు ప్రేక్షకపాత్రేనా..?






**జిన్నారం : మార్చి 7 (పీపుల్స్ న్యూస్)**గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న షెడ్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా సంబంధిత మున్సిపల్ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ మాత్రం గ్రామ పంచాయతీ అనుమతితోనే నిర్మాణ పనులు కొనసాగుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు.దీంతో ఈ అనుమతి ఎలా జారీ అయింది? సంబంధిత అధికారులు దీనిపై ఎందుకు స్పందించలేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం జరుగుతుండగా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవడం వెనుక ఎలాంటి కారణాలు ఉన్నాయో అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

అంతేకాకుండా, నిర్మాణం జరుగుతున్న ప్రాంతానికి సంబంధించిన భామనకుంట (బఫర్ జోన్) అంశాన్ని కూడా అధికారులు సమగ్రంగా పరిశీలించలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్థానికులు అంటున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని, అవసరమైతే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలకు మార్గం సుగమం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చెరువుకుంట పరిధిలో నిర్మాణాల..?**

కొంతమంది వ్యక్తులు చెరువులో మట్టి తవ్వడం వల్ల భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక చెరువు పక్కనే పెద్ద షెడ్ నిర్మాణం చేపట్టడం కూడా అనుమానాలకు తావిస్తోంది. చెరువు పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్మాణం జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు.ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెరువులను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. అక్రమ మట్టి తవ్వకాలు మరియు షెడ్ నిర్మాణంపై అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులను కాపాడకపోతే భవిష్యత్తులో పర్యావరణానికి నీటి వనరులకు పెద్ద నష్టం జరుగుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

# మహిళలకు వందనాలు !

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు



తీసుకుని పోగలం. అంతేగాకుడు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.




## అన్నిరంగాల్లో ఏఐ విప్లవం

**• ఏఐని అంది పుచ్చుకోవడంలోనూ ముందంజలో మహిళ**

**న్యూఢిల్లీ,మార్చి7:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్నిరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డ్ఇన్' తాజా పరిశోధనలో వెల్లడైంది. తమ వ్యాపారాలను మరింత విస్తరించడానికి వీరు 'ఏఐ ఆధారిత ఆటోమేషన్', స్మార్ట్ వర్క్‌ఫ్లోలు మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తమ సంస్థల్లో 'డిజిటల్ పరివర్తన'కు నాంది పలుకుతున్నారు. దీనిపై లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్, ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ.. 'భారతదేశంలోని మహిళా ఉద్యోగులు ఏఐ సాధనాలను ఉపయోగించడంలో బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ.. లేబర్ మార్కెట్ వాస్తవ పరిస్థితులు మాత్రం కాస్త నిరాశజనకంగానే ఉన్నాయి. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో మహిళా కార్మికుల భాగస్వామ్యం ఇప్పటికీ 28.1శాతంతో చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేవలం సాంకేతికత ఒక్కటే సరిపోదు. అయితే ఇక్కడో ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే... ఇప్పటికే విధుల్లో ఉన్న అనేక మంది మహిళలు ఏఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మరింత ఉత్పాదకతను సాధించే సాధనంగా వారు ఏఐని చూస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అవసరమైన ఏఐ నైపుణ్యాలను వారు వేగంగా అందిపుచ్చుకుంటున్నారు.

పనిలో తమ ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించడానికి, నాయకత్వ పాత్రల్లో ఎదగడానికి మహిళలకు ఏఐ ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతుంది,' అని అన్నారు. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలోని మహిళా నిపుణుల్లో 90 శాతం మంది... కార్యాలయాల్లో ఏఐ సాధనాలను ఉపయోగించడం పట్ల తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని చెప్పారు. ఇది పురుషుల కంటే ఎక్కువ. అంతేకాకుండా, ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో కూడా మహిళలు మరింత చురుకుగా ఉన్నారు. తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి 35 శాతం మంది మహిళలు చురుకుగా ఏఐ నైపుణ్యాలను నేర్చుకుంటుండగా, పురుషుల్లో ఈ సంఖ్య 29 శాతంగా మాత్రమే ఉంది. ఈ సానుకూల ధోరణి కేవలం కార్యాలయాలకే పరిమితం కాలేదు. వ్యాపారవేత్తల విభాగంలో కూడా... తమ కంపెనీల వృద్ధిపై పురుషుల కంటే మహిళా వ్యవస్థాపకులు అత్యంత సానుకూలంగా ఉన్నారు. వేగంగా మారు తున్న పరిస్థితులను ఎదుర్కొంటున్న మహిళా నిపుణులకు, ఏఐని స్వీకరించడం అనేది ఒక కెరీర్ అడ్వాంటేజ్ మాత్రమే కాదు.. వారు కోరుకునే కెరీర్ వైపు పయనించడానికి ఇది ఒక తోడ్పాటుగా గుర్తించాలి.

## ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

**• వాడగాలులు వీచే అవకాశం**

**• అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక**



**హైదరాబాద్,మార్చి7:** రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శృాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది.రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీలు పెరుగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. తరుచుగా తగిన మోతాదులో నీరు తాగాలని సూచించారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ప్రయాణాలను తగ్గించుకోవాలని కోరారు.ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి–కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ కేంద్రం రెడ్అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. హైదరాబాద్ నగరంలో కూడా గతంలో కంటే భిన్నంగా మార్చిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37–38 డిగ్రీలుగా నమోదయ్యాయి. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీలపైనే రికార్డు అయ్యింది. మరోవైపు ఎండలు పెరుగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని అధికారులు హెచ్చరించారు.ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న పొడిగాలుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత ఎండలు పెరుగుతాయి. కానీ ఈసారి తొలి వారంలోనే వేడి తీవ్రత మొదలైంది. శనివారం ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జయశంకర్–భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## 20వ శతాబ్దంలో మహిళా దినోత్సవానికి బీజం

**• మహిళల సమానత్వం కోసం జరిగిన పోరాటం**

**న్యూఢిల్లీ,మార్చి7:** మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ విజయాలు అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్‌లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అవును యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు. తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు. అంతేకాదు సమాన వేతనం, పని హక్కుల కోసం నాయకత్వం వహించారు. ఈసారి ఈ ర్యాలీలలో పది లక్షల మందికి పైగా పాల్గొన్నారు. తరువాత 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. ఆ ఆలోచన ఆమోదించబడింది.

ఆదివారం, మార్చి 08, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బంగాళాదుంపలను వంటల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారా - ఇలా వాడితే సూపర్ బెనిఫిట్స్



చాలా మందికి బంగాళాదుంపతో చేసే కూరలన్నా, వంటలన్నా చాలా ఇష్టంగా తింటారు. ఇది వంటలకే కాకుండా చర్మ సౌందర్యానికి కూడా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో చర్మ సమస్యల్ని తగ్గించే సుగుణాలూ బోలెడున్నాయి. అయితే, ఇలా అందాన్ని, ఆరోగ్యాన్ని అందించే బంగాళాదుంప, పాత్రలపై పేరుకున్న తుప్పును కూడా వదిలిస్తుందట. అంతేకాదు, సహజసిద్ధమైన క్లీనింగ్ ఏజెంట్?గా పనిచేయడంతో పాటు ఇంటి అవసరాలకూ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అదేలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఆ పాత్రల్ని మెరిపిస్తుంది : వాతావరణంలోని తేమ కారణంగా స్టీలు, ఐరన్ పాత్రలు తుప్పు పట్టడం సహజమే! అయితే, దీన్ని వదిలించడానికి స్టీల్ స్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ కూడా తగ్గిపోతుంది. అందుకే, దానికి బదులు బంగాళాదుంపను ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో బంగాళదుంపను మందపాటి స్లైసుల్లా కట్ చేసుకొని, ఒక స్లైస్‌ను గిన్నెలు తోమే సోప్ లిక్విడ్‌లో ముంచి లేదంటే బేకింగ్ సోడాలో అద్దుకోవాలని అంటున్నారు. తర్వాత తుప్పు ఉన్న చోట నెమ్మదిగా రుద్దాలని పేర్కొంటున్నారు. ఫలితంగా, తుప్పు వదిలిపోయే అవకాశం ఉంటుందట. ఆ తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేసి పొడిగా తుడిచి ఆరబెడితే సరిపోతుందని సూచిస్తున్నారు. అంతేకాదు, వంటింట్లో తుప్పు పట్టిన చాకులు, కత్తులపై బంగాళాదుంప ముక్కతో రుద్ది ఓ ఐదు నిమిషాలు పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణ నీటితో కడిగి పొడిగా తుడిచేస్తే సరిపోతుందట.మొటిమలు, మచ్చలకు 'చింతపండు ప్యాక్' - ఇలా చేయాలంటున్న నిపుణులు!వెండి నల్లబడిందా?: కాలమేదైనా వెండి నగలు, వస్తువులు నల్లగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు బంగాళా దుంపలు మరిగించిన నీళ్లతో వెండి వస్తువుల్ని క్లీన్ చేయడం మంచి దంటున్నారు నిపుణులు. అది కూడా నీళ్లు బాగా వేడిగా, మరీ చల్లగా ఉండకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఈ నీటిలో ఆయా వస్తువుల్ని వేసి గంట పాటు వదిలేసి ఆ తర్వాత బ్రష్‌తో క్లీన్ చేయాలని సూచి స్తున్నారు. ఈ నీళ్లలో ఉండే స్టార్చ్ నల్లగా మారిన వెండి ఆభరణాలు లేదా వస్తువుల్ని తిరిగి మెరిపించే అవకాశం ఉంటుందని పేర్కొం టున్నారు.మాడిపోతే ఇలా చేయండి!: వంట చేసే క్రమంలో ఒక్కోసారి గిన్నెలు మాడి పోతుంటాయి. అయితే, దీన్ని వదిలించాలన్నా అందుకు బంగాళాదుంప చక్కగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం మందపాటస్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ స్లైస్‌లా కట్ చేసిన ఆలూ ముక్కను నిమ్మరసంలో ముంచి మాడిన ప్రదేశంలో రుద్దాలని పేర్కొంటున్నారు. ఆ తర్వాత దాన్ని 30 నిమిషాల పాటు అలాగే వదిలేయాలని చెబుతున్నారు. ఆ తర్వాత సబ్బు నీటితో నెమ్మదిగా రుద్ది కడిగితే మంచి ఫలితం ఉంటుందని చెబుతు న్నారు.మిర్రర్స్?: ఇంట్లో ఉండే గ్లాస్ కిటికీలు, డ్రస్సింగ్ మిర్రర్లు మసకబారినట్లు కనిపిస్తుంటాయి. అలాంటప్పుడు, వాటిని శుభ్రం చేయటానికి బంగాళదుంప ముక్కను తీసుకుని రుద్దితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని స్టార్చ్ అద్దాలు మసకబారకుండా చేయటంలో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు.చెక్క ఫర్నిచర్ ?: చెక్క వస్తువులు, లెదర్ బ్యాగులు, ఇతర వస్తువుల్ని శుభ్రం చేసుకునేందుకు బంగాళదుంప బాగా పనిచేస్తుంది. ఈ దుంప ముక్కలకు వెనిగర్, టీ స్పూన్ ఉప్పు, చేర్చి స్పాంజితో చెక్క ఫర్నీచర్ పై రుద్దితే అవి తిరిగి కాంతివంతంగా మారతాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, దుస్తులు, కార్పెట్?లపై పడిన టమాట కెచప్? వంటి మరకలను ఆలూతో వదిలించవచ్చని తెలియజేస్తున్నారు. ఆలూ ఉడికించిన నీటిలో స్పాంజ్?ను ముంచి మరక పడిన చోట రుద్దితే మరక వదిలిపోతుందట.

# మిమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదనిపిస్తోందా? - అందుకు కారణం తెలిస్తే షాక్ అవుతారు!



తమల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని కొంతమంది అనుకుంటూ ఉంటారు. తమకంటూ ఎవరూ లేరని, చుట్టూ ఉన్నవారు దూరం పెట్టారని భావిస్తారు. కానీ, నిజానికి మన అలవాట్లు, ఆలోచనా తీరు, మనస్తత్వమే కుటుంబ సభ్యులు, సన్నిహితులు లేదా బంధువులను మనకు దూరం చేస్తాయంటున్నారు మానసిక నిపుణులు. అందుకు కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!అభద్రతా భావం : దగ్గరి వారు ఎప్పుడూ తమకు మొదటి స్థానం దక్కుతుందని ఆశిస్తారు. కానీ, మీరు వేరే వారికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, వారు తమను తాము తక్కువగా చేసుకుంటారు. దీంతో వారు ' మాకంటే వారే ఎక్కువైపోయారా?' అనే ప్రశ్న వారిలో మొదలవుతుంది. తద్వారా మీతో ఉన్న అనుబంధం బలహీనం అవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం అవుతారు. ఈ క్రమంలో బయటి వ్యక్తులతో సంబంధాలు అవసరమే. కానీ, అవి మన దగ్గరి వారు దూరం అయ్యే విధంగా ఉండకూడదు. మన కష్టకాలంలో తోడుగా నిలిచే వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల బంధాలు విచ్ఛిన్నం కాకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? - ఎలా చేయాలి?అతిగా విమర్శించడం : ఎదుటివారిలోని తప్పులను మాత్రమే వెతుకుతూ, ఎప్పుడూ విమర్శిస్తూ ఉంటే వారు మనతో ఉండటానికి ఇష్టపడరు. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. అలాగే, ఏదైనా అపార్థాలు వచ్చినప్పుడు 'నేనే ఎందుకు తగ్గాలి'? లేదా 'నేనే కరెక్ట్' అనే అహం మీకు, మీ సన్నిహితుల మధ్య గోడలు కడుతుంది. అలాకాకుండా ఉండాలంటే, మీ తప్పు ఉన్నా లేకపోయినా సర్దుకుపోయే గుణం ఉండాలంటున్నారు నిపుణులు.క్షమించలేకపోవడం : 'నీళ్లు ఎప్పుడూ ముందుకే వెళ్తాయి' అనే మాటను సాధారణంగా జీవిత గమనాన్ని లేదా కాలాన్ని ఉద్దేశించి వాడుతుంటారు. ఎలాగైతే నదిలో పాత ప్రవాహం వెళ్ళి కొత్త నీరు చేరుతుందో, అలాగే గతంలో మీ సన్నిహితుల వల్ల బాధపడిన సంఘటనలు మార్చిపోయి వారితో సన్నిహితంగా మెరగాలంటున్నారు నిపుణులు. అప్పుడే మనతో అందరూ ఉంటారని సూచిస్తున్నారు.అబద్ధాలు : ఏ బంధానికైనా నమ్మకం పునాది లాంటిది. అబద్ధాలు చెప్పడం లేదా ఇచ్చిన మాట తప్పడం వల్ల మీపై వారికి నమ్మకం పోతుంది. దీనివల్ల మీ మధ్య దూరం పెరుగుతుంది. మళ్లీ ఆ సన్నిహిత్యం రావడం కష్టం. అందుకే, సన్నిహితుల వద్ద మీరు నిజాయితీగా ఉండండి. అప్పుడే, ఎలాంటి పరిస్థితుల్లో అయినా మిమ్మల్ని అర్థం చేసుకుంటారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఎప్పుడూ మీతోనే ఉంటారని పేర్కొంటున్నారు.ఆర్థికంగా ఎదిగినప్పుడు : ఒక వ్యక్తి ఆర్థికంగా ఎదిగినప్పుడు, వారి ప్రవర్తనలో కూడా మార్పు వస్తుంది. అంతేకాదు, గతంలో మీకు ఆర్థికంగా సహాయం చేసిన అవసరం ఇప్పుడు లేదని వారితో నిర్లక్ష్యంగా వ్యవహరించవచ్చు. దీంతో వారి అవసరం మీకు లేదని భావించి దూరంగా ఉంటారు. లేదా మిమ్మల్ని చూసి వారికి అసూయ కలగవచ్చు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్నవారికి మీరు దూరంగా ఉండటమే మంచిదంటున్నారు నిపుణులు. కానీ, మిమ్మల్ని అర్థం చేసుకునే, ప్రోత్సహించే, తోడుగా ఉండే వారు మీఅవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం తో ఉండటం ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. మంచి సంబంధాలు మనషులను, మనసులనూ బలంగా మారుస్తాయట.ఏదైనా బంధం బలంగా ఉండాలంటే సమయం, శ్రద్ధ అనేవి అవసరం. మీరు వారికి సమయం కేటాయించడం, తరుచూ వారిని కలుస్తూ ఉండటం వల్ల వాళ్లూ ఎప్పుడూ మీకు దూరంగా ఉండరు.ఏదైనా మనస్పర్థలు వస్తే మనసులో పెట్టుకోకుండా నేరుగా మాట్లాడి పరిష్కరించుకోవాలి.కేవలం అవసరం ఉన్నప్పుడే కాకుండా, అప్పుడప్పుడు ఫోన్ చేసి పలకరించడం లేదా పండగలకు, వేడుకలకు కలవడం వల్ల ఆప్యాయత పెరుగుతుంది.చిన్నచిన్న తప్పులను లేదా మాటలను పట్టించుకోకుండా వదిలేయడం నేర్చుకోవాలి. అహంకారం కంటే అనుబంధమే గొప్పదని భావించాలి.శుభకార్యాల కంటే, వారు ఏదైనా కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడితే ఆ బంధం జీవితాంతం గుర్తుంటుంది.ఏదైనా ముఖ్యమైన విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు మీ సన్నిహితులతో చర్చించడం వల్ల వారికి మీరు ఇచ్చే గౌరవం అర్థమవుతుంది.మీరు వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేయడానికి పెద్ద పెద్ద పనులు చేయాల్సిన అవసరం లేదు. అప్పుడప్పుడు వారికి చిన్నచిన్న సర్ప్రైజ్?లు ఇవ్వడం లేదా వాళ్లు మీకు చాలా ముఖ్యమని అర్థమయ్యేలాగే చేస్తే బంధం బలపడుతుంది.కుటుంబ సభ్యులు, సన్నిహితుల?తో కలిసి భోజనం చేయడం, షాపింగ్, షికారుకు వెళ్లడం లాంటివి చేస్తుండాలి. అప్పుడే, వాళ్లంతా మీ కోసం ఉన్నారని అనిపిస్తుంది. దీంతో మిమ్మల్ని పట్టించుకోవడం లేదనే భావన దూరమవుతుందట.

# చివరి దశకు చేరుకుందా- సూపర్నోవాగా పేలిపోనుందా- కొత్త అధ్యయనంలో షాకింగ్ విషయాలు!



విశ్వంలోని అత్యంత భారీ నక్షత్రాలలో ఒకటైన "డబ్ల్యూఓహెచ్ జి +64"పై శాస్త్రవేత్తలు ఒక సంచలనాత్మక ఆవిష్కరణ చేశారు. ఈ భారీ నక్షత్రం ఇప్పుడు దాని జీవితపు చివరి దశకు చేరుకుంటోందని, భవిష్యత్తులో ఇది సూపర్నోవాగా పేలిపోవచ్చని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. దీనిపై మరిన్ని విరాలను తెలుసుకునే ముందు అసలు సూపర్నోవా అంటే ఏంటో తెలుసుకుందాం రండి.

సూపర్నోవా అంటే: సూపర్నోవా అంటే విశ్వంలో భారీ నక్షత్రాలు తమ జీవిత కాలం చివర్లో సంభవించే అత్యంత భారీ, ప్రకాశవంతమైన పేలుడు. ఇది కొన్ని వారాల పాటు ఒక మొత్తం గెలాక్సీ కంటే ఎక్కువ కాంతిని వెదజల్లుతుంది, ఇనుము కంటే బరువైన మూలకాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తుంది. ఇవి న్యూట్రాన్ నక్షత్రాలు లేదా బ్లాక్ హోల్స్ వంటి అవశేషాలను వదిలివేస్తాయి.

పేలుడుకు కారణం: నక్షత్రం తన ఇంధనాన్ని కోల్పోయి, సొంత గురుత్వాకర్షణ శక్తికి లోనై, లోపలికి కూలిపోవడం (ఛిశీశ్రీశ్రీaజూంవ) వల్ల ఈ భారీ పేలుడు సంభవిస్తుంది.

జీవిత కాలం ముగింపు: సూర్యుడి కంటే 10 రెట్లు లేదా అంతకంటే ఎక్కువ ద్రవ్యరాశి ఉన్న నక్షత్రాలు మాత్రమే సూపర్నోవాగా మారతాయి.

ఫలితాలు: ఈ పేలుడు అంతరిక్షంలోకి భారీగా పదార్థాన్ని వెదజల్లుతుంది. ఇవి కొత్త నక్షత్రాలు, గ్రహాల ఏర్పాటుకు దోహదపడతాయి.ఇకపోతే తాజా పరిశోధనకు ఏథెన్స్‌లోని నేషనల్ అబ్జర్వేటరీ శాస్త్రవేత్త గొంజలో మున్యోస్-సాంచెజ్ నాయకత్వం వహించారు. ఈ అధ్యయనానికి సంబంధించిన వివరాలను నేచర్ ఆస్ట్రానమీలో ఇటీవల ప్రచురించారు.ఈ అధ్యయనం ప్రకారం, 2014 సంవత్సరంలో ఈ నక్షత్రంలో ఒక కీలక మార్పు సంభవించింది. ఈ భారీ నక్షత్రం ఎరుపు రంగు సూపర్‌జెయింట్ (చల్లని) నుంచి అరుదైన పసుపు రంగు హైపర్‌జెయింట్‌గా మారుతూ గణనీయమైన పరివర్తన చెందుతోంది. శాస్త్రవేత్తలు ఈ పరివర్తనను "డబ్ల్యూఓహెచ్ జి +64" సూపర్‌నోవాగా పేలిపోయేందుకు సిద్ధమవుతోందనడానికి సంకేతంగా భావిస్తున్నారు.విశాల విశ్వంలో ఈ "డబ్ల్యూఓహెచ్ జి +64" నక్షత్రాన్ని 1980లలో గుర్తించారు. ఆ సమయంలో ఇది అసాధారణంగా భారీగా, చల్లగా ఉన్నట్లు గమనించారు. దీని పరిమాణం చాలా పెద్దది, ఎంతగా అంటే దీని వ్యాసార్థం మన సూర్యుడి కంటే దాదాపు 1500 రెట్లు ఎక్కువ. ఇది ద్రవ్యరాశి పరంగా సూర్యుడి కంటే దాదాపు 28 రెట్లు బరువుగా ఉంటుంది. దీంతో ఇది విశ్వంలో తెలిసిన అతిపెద్ద నక్షత్రాలలో ఒకటిగా నిలిచింది.ఈ నక్షత్రం మన పాలపుంత ఉపగ్రహ గెలాక్సీ అయిన లార్జ్ మాగెల్లానిక్ క్లౌడ్‌లో ఉంది. విశేషమేంటంటే, "డబ్ల్యూఓహెచ్ జి +64" మన గెలాక్సీ వెలుపల ఒక వివరణాత్మక చిత్రంగా సంగ్రహించిన మొదటి నక్షత్రం. ఈ చిత్రాన్ని వెరీ లార్జ్ టెలిస్కోప్ ఇంటర్ఫెరోమీటర్‌తో తీశారు. ఈ చిత్రం నక్షత్రం చుట్టూ దట్టమైన ధూళి ప్రవాహాన్ని వెల్లడించింది, ఇది నక్షత్రం వయస్సు పెరిగే కొద్దీ నిరంతరం ద్రవ్యరాశిని కోల్పోతోందని నిర్ధారిస్తుంది.5 మిలియన్ ఏళ్ల కంటే తక్కువ వయస్సు: ఆసక్తికరంగా భారీ పరిమాణంలో ఉన్నప్పటికీ, ఈ నక్షత్రం చాలా చిన్నది (వయసు పరంగా). శాస్త్రవేత్తలు దీని వయస్సు 5 మిలియన్ సంవత్సరాల కంటే తక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా భారీ నక్షత్రాలు చాలా తీవ్రంగా మండుతాయి, అందువల్ల తక్కువ జీవితకాలం ఉంటాయి.ఇంకో వివరంగా చెప్పాలంటే, భారీ నక్షత్రాలు వాటి ద్రవ్యరాశి కారణంగా విపరీతమైన గురుత్వాకర్షణను కలిగి ఉంటాయి. దీనివల్ల లోపలి భాగంలో అణు ఇంధనం (చీబఛ్లిశ్రీవaతీ ఖీబవశ్రీ) చాలా వేగంగా మండుతుంది. ఇవి సూర్యుడి కంటే 20-30 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో, కొన్ని మిలియన్ సంవత్సరాల లోపే శక్తిని కోల్పోయి, చివరికి సూపర్నోవా పేలుడుతో నశించిపోతాయి.

ఈ నేపథ్యంలోనే ఇప్పుడు "డబ్ల్యూఓహెచ్ జి +64" కూడా ఊహించిన దానికంటే త్వరగానే దాని ముగింపు దశకు చేరుకుంటోందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎందుకంటే గత 20 ఏళ్లలో ఈ నక్షత్రంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోవడాన్ని గమనించారు. దీని స్పెక్ట్రం మారిపోయింది, ఉపరితల ఉష్ణోగ్రత 1000 కెల్విన్‌కు పెరిగింది. 2010 నుంచి ఆ+ఆజు ప్రాజెక్ట్ పర్యవేక్షణలో నక్షత్రం సాధారణ ప్రకాశం హెచ్చుతగ్గులు అకస్మాత్తుగా ఆగిపోయాయని వెల్లడైంది. ఇంకా నక్షత్రం రంగులో మార్పులు గమనించారు, ఇది ఉష్ణోగ్రత పెరుగుదలకు సంబంధించినదిగా పరిగణిస్తారు. 2011లో మరో కీలక సంఘటన జరిగింది. ఈ నక్షత్రం ప్రకాశం అకస్మాత్తుగా తగ్గింది. అయితే 2013-2014 మధ్యకాలంలో దాని ప్రకాశం సాధారణ స్థితికి చేరుకుంది. ఈ సమయంలో శాస్త్రవేత్తలు దాని స్వరూపంలో గణనీయమైన మార్పును గమనించారు. ఇది ఎరుపు సూపర్‌జెయింట్ నుంచి పసుపు హైపర్‌జెయింట్‌గా మారింది.నక్షత్రంలో జరిగిన ఈ నాటకీయ పరిణామాలు ఏదో పెద్ద సంఘటన జరుగుతుందని సూచిస్తున్నాయి. అయితే ఇందుకు కారణం దాని బయటి పొరలలో ఒక సహచర నక్షత్రం దాగి ఉండటం లేదా అది భారీ మొత్తంలో పదార్థాన్ని బయటకు పంపి, తనను తాను కప్పివేసుకుని ఉండటం కూడా అయి ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# అమ్మవారికి పసుపు మాల- దాని వెనుక అసలు కారణమేంటో తెలుసా?



అమ్మవారు అనగానే ఆదిపరాశక్తి దుర్గాదేవి గుర్తుకు వస్తుంది. సౌభాగ్య సిద్ధి కోసం, దృష్టి దోష నివారణ కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం అనేది ఒక ఆచారం. అయితే ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు దీని వెనుక గొప్ప ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం దాగి ఉంది. అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఒక అద్భుతమైన పౌరాణిక నేపథ్యం, అంతరార్థం ఉంది. దేవీ భాగవతం, ఇతర శాక్తేయ గ్రంథాల ప్రకారం పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.అమ్మవారికి పసుపు కొమ్ముల మాల ఎందుకు వేస్తారు?పసుపు అనేది సౌభాగ్యానికి, మంగళానికి చిహ్నం. అమ్మవారు స్వయంగా పసుపు వర్ణంలో ప్రకాశిస్తుంటారు. అందుకే ఆ తల్లిని మంగళ రూపిణి అంటారు. పసుపు కొమ్ములు భూమి నుంచి ఉద్భవించిన స్వచ్ఛమైన ప్రకృతి ప్రసాదాలు. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావిస్తాం కాబట్టి, ఆమెకు ఇష్టమైన పసుపు కొమ్ములతో మాల వేసి ఆరాధిస్తాం. శుక్రవారం రోజు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల సమర్పించడం మంచిది.పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం ఏమిటి?జన్మరాహిత్యం: పసుపు కొమ్మును భూమిలో పాతిపెడితే మళ్లీ మొలకెత్తుతుంది. కానీ దానిని ఉడికించి ఎండబెడితే అది మళ్లీ మొలకెత్తదు. మనలోని అరిషడ్వర్గాలను, కోరికలు దహించి వేసి, పునర్జన్మ లేకుండా తనలో ఐక్యం చేసుకోమని అమ్మవారిని వేడుకోవడమే ఈ పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం.ప్రతికూల శక్తులు తొలంచడంపసుపు ఒక అద్భుతమైన క్రిమిసంహారిణి. పసుపు మాల వేయడం వల్ల మన చుట్టూ ఉన్న ప్రతికూల శక్తులు తొలగిపోతాయని నమ్మకం.పసుపు కొమ్ముల మాల ఎలా వేయాలి?అమ్మవారికి వేసే పసుపు కొమ్ముల మాలలో ఉండాల్సిన పసుపు కొమ్ముల సంఖ్య మన సంకల్పాన్ని బట్టి ఉంటుంది. సాధారణంగా 108 కొమ్ములతో మాల తయారు చేస్తారు. అష్టోత్తర శత నామావళికి ప్రతీకగా 108 కొమ్ములతో మాల వేయడం అత్యంత శ్రేష్ఠమని శాస్త్రం చెబుతోంది. వీలు కాని వారు అందులో సగమైనా 54 కొమ్ములతో కూడా మాల తయారు చేసి అమ్మవారికి సమర్పించవచ్చు. కనీసం 21 లేదా 11 కొమ్ములతో మాల తయారు చేసుకోవడం శ్రేయస్కరం. పసుపు కొమ్ముల మాల వేసేటప్పుడు పసుపు దారంతోనే మాల కట్టడం చాలా ముఖ్యం. వీలైతే ఆ మాల కట్టేటప్పుడు లలితా సహస్రనామాలు పఠించడం మంచిదిపసుపు కొమ్ముల మాల ఫలితం ఏమిటి?వివాహం ఆలస్యం అవుతున్న వారు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తే త్వరగా కల్యాణ యోగం కలుగుతుంది. ముత్తైదువులు సౌభాగ్యం కోసం, భర్త శ్రేయస్సు కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తారుదృష్టి దోష నివారణఇంట్లో లేదా వ్యాపారంలో నరఘోష, దృష్టి దోషాలు అధికంగా ఉన్నవారు అమ్మవారికి ఈ పసుపు కొమ్ముల మాల సమర్పిస్తే దృష్టి దోషాలు తొలగిపోతాయి.పసుపు కొమ్ముల మాల వెనుక ఉన్న పౌరాణిక గాథపురాణాల ప్రకారం, అమ్మవారు శుంభ-నిశుంభులనే రాక్షసులను సంహరించే క్రమంలో, వారి సైన్యాధిపతి రక్తబీజుడితో యుద్ధం చేయాల్సి వస్తుంది. రక్తబీజుడి రక్తం నేల మీద పడితే మళ్లీ వందలాది మంది రాక్షసులు పుట్టుకొస్తారు. యుద్ధం వల్ల కలిగే ఉగ్రతను, తాపాన్ని తగ్గించుకోవడానికి, యుద్ధంలో కలిగే గాయాల నుంచి ఉపశమనానికి అమ్మవారు ప్రకృతి ప్రసాదమైన పసుపును ఆశ్రయించిందని దేవీభాగవతంలో వివరించి ఉంది. పసుపులోని క్రిమిసంహారక గుణం, శాంతిని ఇచ్చే స్వభావం వల్ల అమ్మవారు ఉగ్రరూపాన్ని వీడి ప్రశాంతంగా మారుతుంది. అందుకే ఆమె చల్లని చూపు కోసం పసుపు కొమ్ముల మాల వేస్తాంప్రకృతి సంబంధంగాయత్రీ హృదయంలో చెప్పినట్లుగా, అమ్మవారు 'విరాడ్రూపిణి'. అంటే ఈ సృష్టి లోని ప్రతి అణువు ఆమె స్వరూపమే! పసుపులో పృథ్వీ తత్త్వం ఉంటుంది. గాయత్రీ హృదయం ప్రకారం, అమ్మవారి పాదాలు పృథ్వీ లోకానికి ప్రతీకలు. భూమి తనలోని సారాన్నంతటినీ ఒక కొమ్ము రూపంలో దాచి పెడితే అది పసుపు కొమ్ము అవుతుంది. భూమి సంపూర్ణ శక్తిని అమ్మవారికి మాలగా సమర్పించడంలోని రహస్యం ఇదే!ఎందుకు అమ్మవారికే వేస్తారు?హిందూ సంప్రదాయంలో స్త్రీకి 'పసుపు' సౌభాగ్య చిహ్నం. పార్వతీ దేవి తన ఒంటి నలుగు మిశ్రమం నుంచే కదా వినాయకుడిని సృష్టించింది. అంటే పసుపులో సృజనాత్మక శక్తి ఉంది. ఆ శక్తి అమ్మవారికే సొంతం కాబట్టి పసుపు మాల ఆమెకు ప్రీతిపాత్రం. లలితా సహస్రనామం ప్రకారం అమ్మవారిని 'హరిద్రా కుంకుమ ప్రియ' అని పిలుస్తారు. అంటే పసుపు, కుంకుమలంటే అమ్మవారికి అమితమైన ఇష్టం.పసుపు కొమ్ము మాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యం పసుపు కొమ్ము మాల వేయడం అంటే మనలోని "అజ్ఞానాన్ని" వదిలించుకోవడం. పసుపు కొమ్ములను దారంతో బంధించి అమ్మవారి పాదాల చెంత ఉంచడం వల్ల మన మనస్సు పసుపు లాగే పవిత్రంగా, మంగళకరంగా మారుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారికి పసుపు మాల వేస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం రెండూ కలుగుతాయి.

ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## గోపయ్య దిశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 7** వత్సవాయి మండలం కాకరవాయి గ్రామానికి చెందిన గండు గోపయ్య దిశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి -శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రేగళ్ళ రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృధ్వీరాజ్, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్, మండల అనుబంధ విభాగల అధ్యక్షులు గుడిపాటి శేషగిరిరావు, బరిగెల వినోద్ కుమార్, గండు హుస్సేన్, కలక మురళీకృష్ణ, లచ్చ కొండా, వడ్డేంపూడి నాగేశ్వరరావు, తదితరులు నివాళులర్పించారు

## ఎండలు పెరుగుతున్నాయి ... జాగ్రత్త



**రాయదుర్గం మార్చి 7**
వేసవి కాలంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ నుంచి అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ సూచించారు. రాయదుర్గం మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టి, ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. వడదెబ్బ తీవ్ర పరిస్థితుల్లో మెదడు, గుండె, కిడ్నీ మరియు కాలేయంపై ప్రభావం చూపి ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని తెలిపారు. ఎక్కువసేపు ఎండలో ఉండటం, తగినంత నీరు తాగకపోవడం వల్ల వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా రైతులు, నిర్మాణ కార్మికులు, చిన్నపిల్లలు మరియు వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి చల్లని నీరు ఇవ్వాలని, అవసరమైతే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండాలని సూచించారు. అలాగే ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి వారం "ఫ్రైడే డ్రైడే" పాటిస్తూ దోమల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, రవి రాజు, ఏఎన్ఎం వినోద కుమారి, ఎంఎల్‌హెచ్‌పీ కవిత, అంగన్వాడీ కార్యకర్త సుజాత మరియు ఆశా కార్యకర్తలు లక్ష్మీ , చంద్ర కల ,సురేఖ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు - ఎంపీ






**ఏలూరు, ఫిబ్రవరి 07** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (ఫిబ్రవరి 08) సందర్భంగా ఏలూరు జిల్లా తెలుగింటి ఆడపడుచులకు, మహిళామణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. మహిళాభివృద్ధితోనే సమాజాభి వృద్ధి అని, సమాజంలో వెలుగులు నింపే శక్తి మహిళలకే ఉందని బలంగా నమ్మి పనిచేస్తూ, మహిళ భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని తన ప్రకటనలో తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని, మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించిన విషయం తెలిసిందేనన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.తాజాగా 2026- 27 వార్షిక బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,581 కోట్లు, తల్లికి వందనం పథకానికి 9,668 కోట్లు కేటాయించడం మహిళల సంక్షేమంపట్ల కూటమి ప్రభుత్వానికిగల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అలాగే 'దీపం 2' స్కీమ్ కింద ఇప్పటివరకూ 90లక్షల మందికి పైగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్ వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నా మన్నారు. మహిళలను మహాశక్తులుగా మార్చేందుకే "మహాశక్తి పథకం" ప్రకటించామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా 22 సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. ప్రతి తల్లి, చెల్లి, ప్రతి ఇల్లు బాగుంటేనే నిజమైన మహిళా సాధికారిత అని ,ఆ దిశగా అందరూ అడుగులు వేద్దామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## బాపనమ్మ కుటుంబానికి న్యాయం జరగాలి

**వైద్యులపై చర్యలకు ఆదేశించండి**
**ఎస్టి కమిషన్ చైర్మన్ కు వినతి.**



**దేవీపట్నం :** శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జి రెడ్డి వారిని కలిసి రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది కారణంగా మృతి చెందిన బాపనమ్మ భర్త రాజన్నదొర మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ వారితో మాట్లాడుతూ అక్టోబర్ 10 న రంపచోడవరం నర్సాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మ ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అవ్వడం జరిగిందని. బాపనమ్మ, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అక్టోబర్ 20న మృతి చెందడం జరిగింది, మరియు పుట్టిన శిశువు కూడా మరణించడం జరిగిందని. మాత శిశు మరణాలకు రంపచోడవరం వైద్యులు నిర్లక్ష్యమే కారణమని దీనిపై పలుమార్లు ఐటీడీఏ,జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో కూడా పిర్యాదు చేసి ఉన్నాము. అదేవిధంగా జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్కు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు, రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేసి ఉన్నామని. కమిషన్ ల నుండి నోటీసులు వచ్చినప్పటికీ ఇప్పటివరకు బాపనమ్మ కుటుంబాలకి ఏటువంటి న్యాయం చేయలేదని, మాత శిశువులకు కారకులైన వైద్యులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు కావున దీనిపై తగు చర్యలకు ఆదేశించాలని కోరుతూ అదేవిధంగ బాపనమ్మ కుటుంబాని న్యాయం చేయాలని కోరాటం జరిగింది. దీనిపై స్పందించిన చైర్మన్ తగు న్యాయం చేస్తామని తెలియజేశారు వారు ప్రతికపరంగా తెలియజేశారు.

# విజ్ఞాన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**స్త్రీలంటే చులకన లేని సమాజం రావాలి -**
**విజ్ఞాన్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి**







**ఎన్టీఆర్ జిల్లా మార్చి 7** జగయ్యపేట పట్టణంలోని మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 07.03.2026 శనివారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరిగాయి. ముందుగా స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఎస్ పిఈఎల్ఎల్ బిఇఇ.పోటీలో పాల్గొన్న 14 మంది విద్యార్థులలో 11 మందికి బహుమతులు రావటంలో ముఖ్య భూమిక పోషించిన మహిళా టీచర్స్ లను శాలువాతో సన్మానించారు.అనంతరం విజ్ఞాన్ స్కూల్ స్టాఫ్ అందరూ కలిసి ఒక మహిళ అయినప్పటికీ అవిశ్రాంతంగా శ్రమిస్తూ, నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞాన్ రెండు క్యాంపస్ లను గత 25 సంవత్సరములుగా పట్టణంలో ఒక ప్రముఖ విద్యాసంస్థ గా తీర్చిదిద్దుతున్న తమ స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి గారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగం గా ఉన్న మహిళలకు అవకాశాలు కూడా పురుషులతో సమన స్థాయిలో కలిపించాలని , లింగ వివక్ష లేని సమాజం కావాలని , సమాన పనికి సమాన వేతనం , మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు , విద్యావకాశాలు , ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారత జరుగుతుందని , నేటికీ ప్రపంచంలో మహిళను చులకనగా , అబలగానే చూస్తున్నారని , అనేక రకాల దాడులు జరుగుతున్నాయని , నిరోధించటానికి పటిష్టమైన చట్టాలు రావాలని, నేడు ఏ రంగంలో చూసిన మగవారితో సమానంగా విమానయాన రంగం , సైన్యం , పోలీసు , వ్యాపారం , రాజకీయం ఇలా ప్రతి రంగం లోనూ మగవారితో సమానంగా పోటీ పడుతున్నారని, ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకొనే ఈ రోజులలో కూడా మహిళా ఇంకా వివక్షకు గురవుతూనే ఉందని , గతంతో పోలిస్తే ఈ వివక్ష చాలా వరకు తగ్గినప్పటికీ ఇంకా పూర్తిగా సమసిపోవలసిన అవసరం ఉందని ఆయన తెలియజేసారు. అనంతరం మహిళా శక్తిని నిరూపించే, ఒక స్ఫూర్తి దాయకమైన స్కిట్ ను ప్రదర్శించారు.

# ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**ఏలూరు, మర్చి 08.**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మధ్యాహ్నం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ గివ్ టు గెయిన్ నినాదాన్ని ఉటంకిస్తూ స్త్రీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కుటుంబ ఆర్థిక ప్రగతికే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ కే అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబన సాధించిన స్త్రీ అన్ని రంగాల్లోనూ ముందుంటుందన్నారు. అనంతరం మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ టీవీఎస్ పద్మావతి మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ స్త్రీ సాధించిన ప్రగతిని వివరిస్తూ, అధిగమించవలసిన సవాళ్లను కూడా పేర్కొన్నారు. అనంతరం వివిధ విభాగాల అధ్యాపకులు వి వెంకట్రావు, డాక్టర్ ఎం రాంబాబు,ఎస్ పరమేశ,ఎం కృష్ణ చైతన్య,టి వెంకట దురా ప్రసాద్,డా. పిఆర్ కావ్య శ్రీ, డి.సుజాత ప్రసంగించారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు జె మధుసూదన రావు అధ్యాపకేతర సిబ్బంది ఎస్ విజయ రాణి,కే లక్ష్మీ కుమారి,కె నాగవేణి పాల్గొన్నారు.

# కంపెనీలు ఇష్టారాజ్యంగా కోకో గింజలు ధరలు తగ్గించడం వలన నష్టపోతున్న కోకో రైతులు..

**ధరల పాలసీ, ఫార్ములా, కోకో గింజలకు ధర నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.**
**రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే కోకో రైతులు సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలి..**
**ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశం పిలుపు..**







**ఏలూరు మార్చి 7.**కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కంపెనీలు ఇష్టారాజ్యంగా అంతర్జాతీయ మార్కెట్ ధరలు సాకు చూపి దేశీయంగా ధరలు తగ్గించి వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. కోకో గింజలకు ధరల పాలసీ, ఫార్ములా, ధర నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.శనివారం ఏలూరు పవర్ పేట లోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కోకో రైతుల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఏడాది ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్ ధర కిలో కోకో గింజలకు రూ.900లకు పైగా ఉంటే రూ.450 మాత్రమే ధర ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గిందని కిలో గింజల ధరను రూ.400 నుండి రూ.300,రూ.350 లకు తగ్గించి వేయడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరల పాలసీ ప్రకటించకపోవడం వలన కంపెనీల ఇష్టారాజ్యంగా తయారయ్యిందన్నారు. పైగా రైతుల నుండి కోకో గింజలు కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మోండలీజ్ కంపెనీ కొద్ది మంది రైతులు దగ్గరే గింజలు కొనుగోలు చేస్తోందని, దాదాపు 80 శాతం మంది రైతులు వద్ద గింజలు కొనుగోలు చేయకపోవడం వలన వేల టన్నుల గింజలు రైతులు వద్ద నిల్వ ఉండిపోయిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.ఇప్పటికైనా ధరల పాలసీ ప్రకటించాలని కోరారు. కిలో కోకో గింజలకు రూ.500 ధర కల్పించాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ళ వెంకట సుబ్బారావు, పానుగంటి అచ్యుతరామయ్య,ఉప్పల కాశీ మాట్లాడుతూ కోకో గింజలు ధరలు తగ్గించిన కంపెనీలు చాక్లెట్ ధరలు తగ్గించలేదన్నారు. కంపెనీలు లాభాలు దండుకుంటూ కోకో రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఆయిల్ పామ్ గెలలు ధర మాదిరిగా ఫార్ములా రూపొందించి ధర నిర్ణయిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఫార్ములా రూపొందించి ధర నిర్ణయించాలని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కోకో రైతులు రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రుద్రరాజు సుబ్బరాజు, కొండపల్లి సత్యనారాయణ, ఆర్.సుబ్బారావు,కె.సతీష్ బాబు, ఆలపాటి శ్రీనివాసరావు, ఎం.వి.రత్నాజీ, పి.పెదవీర్రాజు, ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి వివిధ జిల్లాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు చేయుతనివ్వండి

**పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్.**
**సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్.**
**సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిరా.**





**ఏలూరు, మర్చి 07** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని 1డివిజన్ నందు డేగా ప్రభాకర్, ఉప్పులూరి హేమ శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ల పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు.ఈ వంద సంవత్సరాలుగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,ఎరువులు సబ్సిడీపై అందించాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని,యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యా వ్యవస్థలో లోపాలను సవరించి నాణ్యమైన విద్య అందించాలని, వ్యవసాయ కార్మికులకు అండగా నిలబడి అనేక పోరాటాలను నిర్వహించిన గొప్ప పార్టీ సిపిఐ అని కొనియాడారు.కార్మికుల పక్షాన పోరాటాలు చేసి అనేక చట్టాలు సాధిస్తే,నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చివేసి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు.ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. మహిళా సాధికారత కోసం,33 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడిన చరిత్ర ఎర్రజెండా సొంతమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే అది గుడ్డిగా చేసే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం,చంద్రబాబు నాయుడు 10 గంటల పని విధానం అమలు చేయడం దారుణమని అన్నారు.ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ గడప గడపకు సిపిఐ కార్యక్రమం ద్వారా ప్రజలందరినీ కలిసి ఉద్యమ సహాయ నిధిని కోరుతుందని, ప్రజల వద్దకు వచ్చే కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు అధిక సంఖ్యలో విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ప్రజల పక్షాన,ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాలకు ప్రజలందరూ ఆర్థిక సహాయం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు శాయన అభిలాష్ కుమార్, లక్కోజు జగదీశ్వరి,సాకేత్,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# మత గ్రంథాలలో మహిళల స్థానం

**- గౌరవం, హక్కులు, బాధ్యతలు**

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు గళం దినపత్రిక ప్రత్యేకం**




ప్రపంచ నాగరికత చరిత్రలో మహిళల పాత్ర అత్యంత ప్రాముఖ్యత కలిగినది.కుటుంబ వ్యవస్థను నిర్మించడం నుంచి సమాజ అభివృద్ధి వరకు మహిళలు కీలక పాత్ర పోషించారు.అయినప్పటికీ అనేక కాలాల్లో మహిళలు వివక్షను, అన్యాయాన్ని ఎదుర్కొన్న వాస్తవం కూడా ఉంది. ఈ నేపథ్యంలో మత గ్రంథాలు మహిళల స్థానం గురించి ఏమి చెబుతున్నాయో పరిశీలించడం అవసరం.ప్రపంచంలోని ప్రధాన మతాలు మహిళలకు గౌరవప్రదమైన స్థానం ఇచ్చాయి. హిందూ మత గ్రంథాలలో మహిళలను గౌరవించాల్సిన అవసరాన్ని స్పష్టంగా పేర్కొన్నారు.లిమనుస్మృతి (3:56)లో "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అని చెప్పబడింది. అంటే మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారని భావం. అలాగే లిలిఋగ్వేదం (10.85.46)లో వివాహం తరువాత కూడా మహిళకు కుటుంబంలో గౌరవప్రదమైన స్థానం ఉండాలని సూచించారు.ఇవి మహిళకు సమాజంలో ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తాయి.క్రైస్తవ మత గ్రంథమైన బైబిల్లో కూడా మహిళలకు సమాన గౌరవాన్ని ఇచ్చారు.గలతీయులకు 3:28లో "పురుషుడూ కాదు, స్త్రీయూ కాదు -- మీరు అందరూ దేవుని ముందు ఒకరే" అని పేర్కొనబడింది. అలాగే సామెతలు 31:10లో ధర్మవంతురాలైన స్త్రీ విలువ మాణిక్యాల కంటే గొప్పదని చెప్ప బడింది. ఇది మహిళల నైతిక విలువను, కుటుంబ నిర్మాణంలో వారి పాత్రను తెలియజేస్తుంది.ఇస్లాం మతంలో మహిళలకు ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. లిలిఖురాన్ (సూరహ్ అన్-నిసా 4:1)లిలో పురుషుడు మరియు మహిళ ఒకే ఆత్మ నుండి సృష్టించబడ్డారని పేర్కొనబడింది. అలాగే సూరహ్ అన్-నిసా 4:7లో మహిళలకు వారసత్వ హక్కు ఉందని స్పష్టం గా పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ (స.అ.వ) "స్వర్గం తల్లుల పాదాల క్రింద ఉంది" అని చెప్పడం తల్లి స్థానం ఎంత గొప్పదో తెలియజేస్తుంది.బౌద్ధమతం కూడా మహిళలు ఆధ్యాత్మిక సాధన ద్వారా జ్ఞానోదయాన్ని పొందగలరని బోధిస్తుంది.అంటే మతాలన్నీ మహిళల సామర్థ్యాన్ని గుర్తించి, వారి పాత్రను సమాజ నిర్మాణంలో కీలకంగా పేర్కొన్నాయి.అయితే సమస్య మత గ్రంథాలలో కాకుండా వాటి అర్థాన్ని సమాజం తప్పుగా గ్రహించడంలోనే ఉంది.కొన్ని సందర్భాల్లో మతం పేరుతో మహిళల హక్కులను పరిమితం చేసిన ఘటనలు కనిపించాయి. ఇది అసలు మత బోధనలకు విరుద్ధం. మత గ్రంథాల అసలు ఉద్దేశ్యం మహిళలకు గౌరవం, రక్షణ మరియు హక్కులు కల్పించడం.అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ దృక్పథం అహ్మదీయ ముస్లిం సమాజం స్థాపకుడు మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మహిళల గౌరవం మరియు విద్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఆయన రచనల్లో మహిళలు ఆధ్యాత్మికంగా, నైతికంగా సమా జాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు.కుటుంబం మరియు సమాజం అభివృద్ధి మహిళల విద్య, నైతికతపై ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ప్రపంచాధినేత మిర్జా మస్రూర్ అహ్మద్ కూడా మహిళల విద్య, గౌరవం సమాన అవకాశాలపై తరచుగా ప్రస్తావిస్తున్నారు. ఆయన ప్రసంగాలలో మహిళలు తమ నైతిక విలువలు, విశ్వాసం, విద్య ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచిస్తున్నారు.మహిళలను గౌరవించడం, వారి హక్కులను కాపాడడం ఇస్లాం యొక్క అసలు బోధన అని ఆయన పునరు ద్ఘాటిస్తున్నారు.మొత్తానికి ప్రపంచంలోని మత గ్రంథాలన్నీ మహిళలను గౌరవించాలి, వారి హక్కులను కాపాడాలి అని స్పష్టంగా చెబుతున్నాయి.మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి కూడా ఆధారస్తంభాలు. కాబట్టి మత బోధనల అసలు సారాన్ని అర్థం చేసుకొని మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం సమాజ పురోగతికి అత్యంత అవసరం.మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదు.

# రేగొండ రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు అరెస్ట్

**- మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్ ఇద్దరి మృతి--రిమాండ్‌కు తరలింపు**

**భూపాలపల్లి రేగొండ :**
రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడపడం వల్ల జరిగిన ఈ ప్రమాదంలో టూ వీలర్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన అన్నునూరి భరత్ (22) ఈ నెల 5వ తేదీన తన స్నేహితులతో కలిసి కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.అనంతరం చల్లగరిగ గ్రామంలోని వైన్ షాప్ వద్ద మద్యం కొనుగోలు చేసి గ్రామ శివారులో మద్యం సేవించారు.అనంతరం మద్యం సేవించిన స్థితిలోనే ు+ 37 4906 నంబర్ గల షిఫ్ట్ డిజైర్ కారును అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ పరకాల వైపు వెళ్తుండగా రేగొండ మండలం కొత్తపల్లి గ్రామ శివారు వద్ద ఎదురుగా వస్తున్న టూ వీలర్‌ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో టూ వీలర్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే మద్యం సేవించి వాహనం నడిపిన విషయం బయటపడుతుందనే భయంతో నిందితుడు సంఘటనా స్థలం నుంచి పరారైనట్లు విచారణలో వెల్లడైంది.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసింది. అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు.

# లచ్చన్నగూడెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ మహోత్సవం"


**వేంసూరు,మార్చి 7** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్నగూడెం గ్రామంలో ఈ నెల 15న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్య అతిథులు:ఈ కార్యక్రమానికి విగ్రహావిష్కర్తగా తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని విచ్చేయనున్నారు. జెండా ఆవిష్కరణను జాతీయ టీడీపీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న నిర్వహిస్తారు. ఈ సభా కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్, ఖమ్మం జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు డాక్టరు వాసిరెడ్డి రామనాథం అధ్యక్షత వహించనున్నారు.హాజరుకానున్న ప్రముఖులు:ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని



నరసింహులు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), టీటీడీ మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, రాష్ట్ర టీడీపి నాయకులు కనగాల సాంబశివరావు, మాజీ కార్యదర్శులు కురపాటి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కేతినేని హరీష్ చంద్ర, జిల్లా టీడీపి నాయకులు వనమా వాసు తదితరులు పాల్గొంటారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ మోరంపూడి చంద్రశేఖర్ కోరారు. మరిన్ని వివరాలకు 6281 549 399 నంబరును సంప్రదించవచ్చు.

# రాష్ట్రంలో భగ్గుమంటున్న సూరీడు

## - మార్చి ప్రథమార్ధంలోనే 40 డిగ్రీలు దాటిన టెంపరేచర్




రాష్ట్రం వ్యాప్తంగా భానుడు ఉగ్రరూపాన్ని దాల్చుతున్నాడు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. మార్చి ప్రథమార్థంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. సెగలుకక్కుతున్న సూర్యుడి ప్రతాపానికి జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది తీవ్ర వడగాల్పులు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పుడే ఎండలు ఈ స్థాయిలో ఉంటే ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితేంటని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.తెలంగాణ వ్యాప్తంగా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పది గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. నీడ పట్టున ఉన్నప్పటికీ వేడి సెగలు ముఖాలను తాకుతుంది. పగటి వేళల్లో జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. దంచుతున్న ఎండల వల్ల చిరు వ్యాపారులతో పాటు ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు ఎండ తాకిడి మరోవైపు జనం బయటకి రాకపోవడంతో అమ్మకాలపై ప్రభావం పడుతోంది. గిరాకీలు రాక వాళ్ల ఉపాధిపైన తీవ్ర ప్రభావం చూపోతుంది.మార్చి ప్రథమార్థంలోనే దంచుతున్న ఎండలు : మార్చి ప్రథమార్థంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న ఒక్క రోజే మహబూబ్?నగర్, భద్రాచలంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ 38.8, ఖమ్మం 38.6, నిజామాబాద్ 37.6, రామగుండం 37.6, హైదరాబాద్ 37, మెదక్ 36.6, హన్మకొండ 36, నల్గొండ 34 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గాలి దిశమార్చుకోవడం వల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగాయని వాతావరణ శాఖ ప్రకటించింది. తూర్పు గాలులు కాకుండా ఉత్తరాది నుంచి వీస్తున్న పొడిగాలుల వల్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వెల్లడించింది. దీంతో సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఇవాళ, రేపు, ఎల్లుండి ఇదే పరిస్థితి కొనసాగుతుందని చెప్పింది. పదో తేదీ నుంచి తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అప్పుడు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి 2 డిగ్రీలు తగ్గే అవకాశం ఉన్నట్లు చెప్పింది.నానా అవస్థలు పడుతున్న చిరువ్యాపారులు : ఎండ దెబ్బ చిరువ్యాపారులు, ఆటో డ్రైవర్లపైన తీవ్రంగా పడింది. ఎండ భయానికి జనాలు బయటకు రాకపోవడంతో శీతల పానియాలు, పండ్లు, చుడువా అమ్మకాలు తగ్గిపోయాయి. ఆటో డ్రైవర్లకు గిరాకీ దొరకకపోవడంతో చెట్ల నీడన ఆటోలు పెట్టుకుని సేదతీరుతున్నారు. హైదరాబాద్‌లోనూ ఎండ తీవ్రత అధికంగా ఉంది. నిన్న ఒక్క రోజే 37 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. నిత్యం రద్దీగా ఉండే నగరంలోని అనేక ప్రాంతాల్లో జనసందోహం పెద్దగా కనిపించడంలేదు. ఉదయం పది నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడి భగభగలు ఉండటంతో తమ వ్యాపారాలు సాగడంలేదని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ జాగ్రత్తలు పాటించడం మేలు :ఎండలు మండుతున్న నేపథ్యంలో నిపుణుల సూచనలు ఇవే.పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులుపై అధికంగా ఉండే అవకాశం ఉంటుంది.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందిఆ సమయంలో బయట తిరుగకపోవడమే ఉత్తమం. వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీలు ధరించాలి.బయటకు వెళ్లినప్పుడు వెంట నీళ్లసీసాలు, గ్లూకోజ్, కొబ్బరి నీళ్లు? లాంటివి తీసుకువెళ్లాలి.రెండేళ్లలోపు పిల్లలు డీహైడ్రేషన్?కు గురికాకుండా తల్లిపాలు మ్కువసార్లు ఇవ్వాలి.బయటకు వెళ్లాల్సి వస్తే తెల్లని వస్త్రాలు ధరించాలి.వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు చెట్ల నీడలో సేద తీరాలి.వడగాల్పుల తీవ్రత ఉండే అవకాశం : గత పదేళ్లలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయని ప్రముఖ పర్యావరణవేత్తలు చెబుతున్నారు. పగటి పూట ఉష్ణోగ్రతల కంటే రాత్రిపూట ఉష్ణోగ్రతలే ఈసారి పెరిగే అవకాశం కనిపిస్తోందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది కాలం కానీ కాలంలో అధిక వర్షాలు కురవడం చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్లే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో గాలి ప్రసరించే అవకాశంలేని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని ఇలాంటి ప్రాంతాల్లో వాతావరణ శాఖ చెప్పిన దానికంటే నాలుగైదు డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పర్యావరణ వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేడి తాపం పెరగడం వల్ల మంచి నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

# భూపాలపల్లిలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**- మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే గండ్ర**

**- సత్యనారాయణ రావు సన్మానం--అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు**



**భూపాలపల్లి :**
భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల




సేవలను గుర్తిస్తూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి శాలువాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.నగర పరిశుభ్రత, ప్రజా సేవల నిర్వహణలో వారు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు మరియు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ ప్రాంతంలోని 1000 క్వార్టర్స్ వద్ద జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్‌తో కలిసి ముస్లిం సోదరులతో సౌహార్దంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పర్వదినం పరస్పర సహకారం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని మతాల మధ్య ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలే మహారాణులు పలువురు వక్తలు



**ఖమ్మం పట్టణం మార్చి 07**
గతం కంటే ప్రస్తుతం మహిళలు ప్రవేశించని రంగం, రాణించని రంగాలు ఏమీ లేవని, అన్నింటా మహిళలు దూసుకుని పోతున్నారని, కేవలం ఇళ్లు మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని తమ భుజాన మోస్తూ సంరక్షిస్తున్న వారంతా.. మహిళలే కాబట్టి మహిళలే మహారాణులని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని రఘునాథ పాలెం మండల కేంద్రంలో గల నిర్మాణం కానున్న సేవా లాల్ మహరాజ్ ఆలయ ప్రాంగణంలో వీరనారీమణుల ఆశయసాధన సమితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహిళల ప్రాశస్త్యాన్ని, ప్రాధాన్యతను నేటి సమాజంలో వారి ఔనత్యాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. తొలుత వీరనారీమణుల ఆశయ సాధన సమితీ గౌరవ సలహాదారులు, ముఖ్య అతిథి చిట్యాల స్వేత మాట్లాడుతూ.. సమాజంలో గల ద్వంద్వ ప్రవృత్తిని ఎండగట్టాలని మహిళలకు తగిన గౌరవం ఇస్తామంటూనే వారిని




అగౌరపరిచే పరిస్థితుల మధ్య మనం జీవిస్తున్నామని వీటికి ఎదురీదుతూనే ప్రతిఘటనాత్మక పోరాటాలు చేయాలని అప్పుడు మనకు విజయాలు దక్కతాయని అన్నారు. మహిళలు తలుచుకుంటే అసాధ్యమనేది ఏదీ లేదని, కుంగిపోకూడదని మన మీద ఇల్లు, సమాజమే ఆధారపడి ఉండగా మనం వెనుకడుగు వేయకూడదని అన్నారు. నేటి తరం చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మిస్సెస్ ఇండియా ఫస్ట్ రన్నరప్ ఎంఏ.ఫర్హా మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నటువంటి మహిళలు సామాన్య మహిళలుగా మిగలకూడదని అనుకుంటే వారు ముందుకొచ్చి జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కోరారు. మహిళలు వివక్షతకు, ఆత్మ న్యూనతకు కూడా గురికాకూడదనుకుంటే వారంతా జ్ఞానం కోసం .., ఆ జ్ఞానానికి విద్యాభ్యాసన అత్యంత ఆవశ్యకత అని అన్నారు. ఇదే సమయంలో తమ ఆరోగ్యం, తమ ఆర్థిక భద్రతలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని విషయాల్లో పరిపూర్ణత సాధించాలని అప్పుడు మహిళలకు ఎలాంటి అవరోధాలు ఉండవని తెలిపారు. సామాజిక ఉద్యమకారిణి విజయలక్ష్మీ మాట్లాడుతూ.. సమాజంలో అత్యధిక సంఖ్యాక వర్గంగా మన మహిళలే ఉన్నారని గతంలో వలే కాకుండా నేడు మనం మహారాణులు గా సమాజంలో ప్రభావ శీలులు గా జీవిస్తున్నామని అన్నారు. కారణం విద్య కాబట్టి ప్రతీ ఒక్కరు చదువుకోవాలని సూచించారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. నేడు అన్నింట మహిళలే దూసుకుని పోతున్నారని అన్నారు. మహిళలకు తగిన ప్రోత్సాహం అందజేస్తే వారు మంచిగా రాణిస్తారని పేర్కొన్నారు. మహిళల పట్ల వివక్షతను ప్రదర్శించకూడదని వారికి తగిన సహకారం అందజేస్తే మంచిదని తాను కూడా మహిళల పట్ల సానుభూతితో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటానని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ బాణోత్ భద్రు నాయర్, రఘునాథపాలెం సర్పంచ్ గాజుల క్రిష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ వీరన్న నాయక్ లు ప్రసంగించగా నాయకులు భూక్యా జ్యోతి, కె.స్పందన, జాన్సీ, నాగమణి, సరోజిని, బాణోత్ ఉషా, వి.భద్రమ్మ, కవిత, లక్ష్మీ, సుభద్ర, రంగమ్మ, లక్ష్మీ నాయక్, బి. లక్ష్మీ, విజయ, షరీఫా బేగం, ప్రమీల, నద్యా నాయక్, బాలు నాయక్, సంజీవరావు, దాసరి శ్రీనివాస్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకేష్, విజయ, శ్రీనివాస చారీ, వీరన్న, డాక్టర్ రామకోటీ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్, కళాకారులు పమ్మి రవి, ఫక్రుద్దీన్, కొమ్ము రాదా తదితరులు పాల్గొన్నారు.

# బుమ్రా కూడా మనిషేనని, తప్పులు చేయవచ్చు

**• న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్**



సెమీఫైనల్లో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, టీమిండియా టైటిల్‌కు కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, కానీ న్యూజిలాండ్ ఇప్పటికే మ్యాచ్‌కు ముందే తన వ్యూహాన్ని స్పష్టం చేసింది. స్టార్ న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికరమైన ప్రకటన చేస్తూ, అతను కూడా మనిషేనని తప్పులు చేయగలడని చెప్పాడు.నిజానికి, టీ20 ప్రపంచ కప్ 2026 సెమీ-ఫైనల్లో, భారత జట్టు ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అధిక స్కోరును నమోదు చేసింది . డెత్ ఓవర్లలో బుమ్రా అద్భుతమైన బౌలింగ్ జట్టు విజయాన్ని ఖాయం చేసింది. బుమ్రా ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని, న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా పూర్తిగా సిద్ధంగా మైదానంలోకి దిగేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఫైనల్‌కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో గ్లెన్ ఫిలిప్స్ మాట్లాడుతూ, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడని, కానీ ప్రతి ఆటగాడిలాగే, అతను కొన్నిసార్లు తప్పులు చేస్తాడని చెప్పాడు. “బుమ్రా ఒక తెలివైన బౌలర్, చాలా వైవిధ్యం కలిగి ఉంటాడు. అతను చాలా కచ్చితమైన యార్కర్లను వేస్తాడు, ముఖ్యంగా డెత్ ఓవర్లలో, కానీ అతను కూడా మానవుడే, అతను ఒక రోజు తప్పు చేస్తే, మనం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నాడు. ఫిలిప్స్ కూడా తన జట్టు ఒకో వ్యూహంతో మైదానంలోకి దిగదని చెప్పాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పరిస్థితులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకుంటారని వెల్లడించారు. బౌలర్లకు అనుగుణంగా తమ లైన్ అండ్ లెంగ్త్‌ను మార్చుకుంటారు. బుమ్రా నాలుగు ఓవర్లు వేయడం కూడా తమకు అనుకూలంగా మార్చుకోవాలని న్యూజిలాండ్ జట్టు భావిస్తోంది.

# “భారత్ ఫ్యాన్స్‌ను సైలెంట్ చేస్తాం!”

**• టీమ్ఇండియా అభిమానులకు న్యూజిలాండ్ కెప్టెన్ వార్నింగ్!**



టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ పోరుకు సమయం ఆసన్నమైన వేళ, మైదానం వెలుపల మాటల యుద్ధం మొదలైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న తుది పోరుపై కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెగలు రేపుతున్నాయి. గతంలో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ అన్న మాటలనే ఇప్పుడు సాంట్నర్ పునరుద్ఘాటించారు. భారత అభిమానుల కేరింతలను మ్యూట్ చేస్తామంటూ గట్టిగా చెప్పారు. “ఫైనల్ మ్యాచ్ కోసం మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము. గ్యాలరీ నిండా ఉండే భారత అభిమానుల అరుపులు, కేకలను మేము పూర్తిగా నిశ్శబ్దం చేస్తాము. 2023లో ఆస్ట్రేలియా ఎలాగైతే భారత్‌ను వారి సొంత గడ్డపై కట్టడి చేసిందో, మేము కూడా అదే పునరావృతం చేస్తాము” అని సాంట్నర్ ధీమా వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమ్ ఇండియాపైనే ఒత్తిడి ఎక్కువగా ఉందని సాంట్నర్ విశ్లేషించారు. గత టీ20 ప్రపంచకప్ ఛాంపియన్స్‌గా నిలిచిన భారత్.. ఈసారి సొంత గడ్డపై ఆడుతుండటంతో కప్ నిలబెట్టుకోవాలనే ఒత్తిడి వారిపైనే ఉంటుంది. ఈ ఒత్తిడిని ఆసరాగా చేసుకుని భారత్‌ను ఓడించడం మాకు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శనను సాంట్నర్ ప్రశంసించారు. “బుమ్రా సెమీఫైనల్లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ ఇది ఫైనల్. ఇక్కడ ఒక ఆటగాడి కంటే జట్టుగా మేము ఎలా రాణిస్తామన్నదే ముఖ్యం. బుమ్రాను ఎదుర్కోవడానికి, అలాగే భారత బ్యాటింగ్ లైనప్‌ను కట్టడి చేయడానికి మా దగ్గర పక్కా ప్లాన్ ఉంది” అని తెలిపారు. గతంలో న్యూజిలాండ్ పలుమార్లు ఐసీసీ టోర్నీల ఫైనల్స్‌కు చేరుకున్నా, ట్రోఫీని ముద్దాడలేకపోయింది. “గతంలో మేము ఫైనల్స్‌లో ఓడిపోయి ఉండవచ్చు, కానీ ఈసారి మా జట్టు భిన్నంగా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో ప్రతి ఆటగాడికి ఒక స్పష్టమైన లక్ష్యం ఉంది. ఈసారి కచ్చితంగా ట్రోఫీతోనే తిరిగి వెళ్తాం” అని సాంట్నర్ స్పష్టం చేశారు.

# వరుణ్ స్థానంలో సిరాజ్ జట్టులోకి !

మరికొద్ది గంటల్లో టీ20 ప్రపంచకప్ 2026 విజేత ఎవరో తేలిపోనుంది! అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం అనగా మార్చి 8వ తేదీ జరగనున్న ఈ సూపర్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌ను ‘ప్లేయింగ్ ఇX’ ఎంపిక తీవ్రంగా కలవరపెడుతోంది.సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది.ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లొసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4




ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కివీస్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. వారిని అడ్డుకోవడానికి ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ కీలకం కాగలడు. అయితే, సుందర్‌ను తీసుకోవాలంటే ఇన్-ఫామ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం అసాధ్యం. కాబట్టి వరుణ్ స్థానంలో సుందర్‌ను ఆడించే అవకాశాలూ ఉన్నాయి. వరుణ్ చక్రవర్తి విఫలమవుతున్న నేపథ్యంలో, అనుభవం ఉన్న కుల్దీప్ యాదవ్ పేరును కూడా మేనేజ్‌మెంట్ పరిశీలిస్తోంది. పెద్ద మ్యాచ్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్ జట్టుకు ప్లస్ అవుతుందని కొందరు భావిస్తున్నారు. టీమ్ఇండియా ఐదో బౌలర్ కష్టాలు ఎదురుకానున్నాయి. శివమ్ దూబే ఎకానమీ రేట్ (14.12) ఆందోళనకరంగా ఉంది.

# చరిత్ర సృష్టించిన ఎనాబెల్ సదర్లాండ్



ఒకవైపు భారత్ వేదికగా పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ ఫీవర్ ఊపేస్తుంటే.. మరోవైపు ఆస్ట్రేలియా గడ్డపై మహిళల క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు నమోదైంది. భారత్, ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్ ఎనాబెల్ సదర్లాండ్ చరిత్ర సృష్టించింది. పర్త్ వేదికగా జరుగుతున్న ఈ పోరులో సదర్లాండ్ తన బ్యాటుతో టీమిండియా బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి, మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతమైన సెంచరీ (129 పరుగులు) సాధించింది. విశేషం ఏంటంటే.. మహిళా టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు బాదిన తొలి బ్యాటర్ గా ఆమె రికార్డు సృష్టించింది. 2024లో సౌతాఫ్రికాపై డబుల్ సెంచరీ (210), 2025లో ఇంగ్లండ్‌పై 163 పరుగులు చేసిన సదర్లాండ్, ఇప్పుడు భారత్‌పై సెంచరీతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కేవలం 7 టెస్టుల కెరీర్‌లోనే 4 సెంచరీలు బాదిన ఆమె, మహిళా క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది.

# కివీస్‌తో ఫైనల్ వేళ టీమ్ఇండియా హోటల్ మార్పు




అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం టీమ్ఇండియాకు ఎన్నో గొప్ప విజయాలను అందించింది. కానీ అదే వేదికపై గుండెకోత మిగిల్చిన చేదు జ్ఞాపకాలు కూడా అక్కడే ఉన్నాయి. మార్చి 8న న్యూజిలాండ్‌తో జరగబోయే హై వోల్టేజ్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు ముందు భారత జట్టు తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఒక నగరానికి వెళ్ళినప్పుడు ఒకే హోటల్‌లో బస చేసే అలవాటు ఉన్న టీమ్ఇండియా, ఈసారి మాత్రం తన బేస్ మార్చుకుంది. ఇది కేవలం లాజిస్టికల్ మార్పు అని అధికారులు చెబుతున్నా, సోషల్ మీడియాలో మాత్రం సెంటిమెంట్ కోణంలో అనేక రకాల ఆలోచనలు మొదలయ్యాయి. అహ్మదాబాద్ గడ్డపై మళ్ళీ పాత ఫలితాలు రిపీట్ కాకుండా ఉండేందుకే జట్టు ఈ నిర్ణయం తీసుకుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజానికి ఐటిసి నర్మదా హోటల్‌తో టీమ్ఇండియాకు కొన్ని బ్యాడ్ సెంటిమెంట్స్ ముడిపడి ఉన్నాయి. 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే వరల్డ్ కప్ ఫైనల్ సమయంలో భారత జట్టు అక్కడే బస చేసింది. ఆ రాత్రి జరిగిన ఓటమి కోట్లాది మంది భారతీయుల హృదయాలను బద్దలు చేసింది. అంతేకాకుండా, ప్రస్తుత 2026 టీ20 వరల్డ్ కప్‌లో కూడా ఇదే వేదికపై సౌతాఫ్రికాతో జరిగిన సూపర్ 8 ఓపెనర్‌లో భారత్ ఓడిపోయింది. ఈ రెండు సందర్భాల్లోనూ పాత హోటల్ లోనే ఉండటం వల్ల, ఈసారి హోటల్ మారడం భారత జట్టుకు కలిసి వస్తుందని, బ్యాడ్ సెంటిమెంట్ నుంచి బయటపడేందుకే ఈ నిర్ణయం అని అభిమానులు భావిస్తున్నారు. భారత జట్టు తన బసను ఐటిసి నర్మదా నుంచి తాజ్ స్కైలైన్‌కు మార్చుకోవడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఐసీసీ నిబంధనలే. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ముందే నిర్ణయించిన ప్రకారం, ఫైనల్‌కు అర్హత సాధించిన మొదటి జట్టుకు అధికారికంగా ఐటిసి నర్మదా హోటల్‌ను కేటాయించాలి. ఈ క్రమంలో న్యూజిలాండ్ మొదట ఫైనల్‌కు చేరుకోవడంతో ఆ హోటల్ కివీస్ జట్టుకు దక్కింది. దీంతో భారత్ తాజ్ స్కైలైన్‌ను ఎంచుకోవాల్సి వచ్చింది. పైకి ఇది సాధారణ మార్పులా కనిపిస్తున్నా, జట్టుకు ఇది ఒక విధంగా కొత్త వాతావరణాన్ని, కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని కొందరు భావిస్తున్నారు. నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ రికార్డులు చూస్తే చాలా మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటివరకు ఇక్కడ ఆడిన 10 టీ20 మ్యాచ్‌లలో భారత్ 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 3 సార్లు ఓటమి పాలైంది. కేవలం గణాంకాల పరంగా చూస్తే భారత్ ఇక్కడ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. కానీ, వరల్డ్ కప్ ఫైనల్ వంటి భారీ మ్యాచ్‌లలో చిన్న చిన్న విషయాలు కూడా ఆటగాళ్ల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయి. ఒక కొత్త హోటల్ కొత్త అదృష్టాన్ని తెచ్చిపెడితే, అహ్మదాబాద్ స్టోరీ లైన్ పూర్తిగా మారిపోయే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఏదేమైనా, అదృష్టం కంటే ఆటగాళ్ల ప్రతిభనే ప్రధానమైనా, ఇలాంటి మార్పులు జట్టులో సానుకూల వాతావరణాన్ని క్రియేట్ చేస్తాయనడంలో సందేహం లేదు. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న టీమ్ఇండియా, ఇప్పుడు అదే జోరును అహ్మదాబాద్‌లో కూడా చూపాలని పట్టుదలతో ఉంది. సంజు శాంసన్ వంటి ఆటగాళ్లు భీకరమైన ఫామ్‌లో ఉండటం జట్టుకు అసలైన బలం.

# అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ

ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 తుది ఘట్టానికి చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న ఈ మహా సంగ్రామంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐపీఎల్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చిన ఈ యువ కెరటం.. ప్రపంచకప్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ కప్ టోర్నీలో అభిషేక్ ప్రదర్శన గణాంకాలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి వరుసగా మూడు సార్లు డకౌట్ అవ్వడం అభిషేక్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఒకే ఒక్క అర్ధ సెంచరీ మినహాయిస్తే.. మిగతా మ్యాచ్‌ల్లో అతను రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయాడు. దీంతో, “ఐపీఎల్ పిచ్‌లపై ఆడినంత సులభం కాదు ఐసీసీ టోర్నీలు” అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టి మరో ప్లేయర్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఇంతటి విమర్శల సుడిగుండంలోనూ జట్టు యాజమాన్యం.. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మను వెనకేసుకొస్తుండటం గమనార్హం. గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ బృందం అభిషేక్ శర్మను కేవలం ఒక బ్యాటర్‌గా మాత్రమే కాకుండా జట్టులో ఒక ‘ఎక్స్ ఫ్యాక్టర్’గా చూస్తోంది. ఒక్కసారి అభిషేక్ ఫామ్ అందుకుంటే ప్రత్యర్థి బౌలింగ్ దాడిని చిన్నాభిన్నం చేయగలడని గంభీర్ గట్టి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చి అనవసరమైన ప్రయోగాలు చేయడం కంటే, నమ్మకమున్న ఆటగాళ్లకే మద్దతు ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించుకుంది.అభిషేక్ శర్మకు తోటి ఆటగాళ్ల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ కూడా అభిషేక్‌పై సానుకూల వ్యాఖ్యలు చేశారు. పెద్ద మ్యాచ్‌లలో ఒత్తిడిని అధిగమించి ఆడే సత్తా అభిషేక్‌కు ఉందని.. అటువంటి ఆటగాళ్లు ఒక్కసారి క్లిక్ అయితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుందని సంజు అభిప్రాయపడ్డాడు. వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన టీమిండియా.. తుది మెట్టు వద్ద రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదని జట్టు సభ్యుల మాటలను బట్టి అర్థమవుతోంది.మొత్తానికి మార్చి 8న జరగబోయే ఫైనల్ పోరు అభిషేక్ శర్మ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. తనపై వస్తున్న విమర్శలకు మైదానంలో బ్యాట్‌తోనే సమాధానం చెప్పాల్సిన బాధ్యత అతనిపై ఉంది. గంభీర్, జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని అభిషేక్ నిలబెట్టుకుంటే.. టీమిండియా మరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడటం ఖాయం. ఒకవేళ మరోసారి నిరాశపరిస్తే మాత్రం,



## ఉస్తాద్ భగత్‌సింగ్..
### నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్




ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ప్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

## చిరుకు ఎన్టీఆర్ అవార్డు రావడం అభినందనీయం

**అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ -నాగచైతన్యకు అవార్డుపై నాగార్జున ఆనందం**



హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ): అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ అవార్డు విజేతలకు అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు తెలిపారు. తన కుమారుడు నాగచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. చైతూ ఉత్తమ నటుడిగా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'తండేల్' సినిమాలో అద్భుతంగా నటించాడని, ఈ అవార్డుకు అతడు అర్హుడని కొనియాడారు. 'దుల్ల కొడతా నాన్న' అంటూ తండేల్ డైలాగుకు హార్ట్ ఎమోజీ జోడించి అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఏయన్నార్ పేరుతో అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏయన్నార్ అవార్డు జయసుధకు రావడం ఆనందంగా ఉందన్నారు.తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. నాణ్యమైన కంటెంట్‌తో కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఎప్పుడూ ముందుండే ఈటీవీ విన్ ఏకంగా 6 అవార్డులను సొంతం చేసుకుంది. ఈ సంస్థ నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి 4 అవార్డులకు ఎంపిక కాగా.. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ (డెబ్యూ)గా లిటిల్ హార్ట్స్, ఉత్తమ బాలల చిత్రంగా అనగనగా నిలిచాయి.

## దీపికకు మద్దతు ప్రకటించిన అనన్య పాండే




ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షూటింగ్ విషయంలో ఎప్పుడూ ఫిర్యాదులు చేయలేదు. ఇప్పుడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పులేదని అనన్య పేర్కొన్నారు. పని వేళల విషయంలో ఎటువంటి కఠినమైన నిబంధనలు ఉండకూడదన్నారు. దీపికా లాంటి స్టార్ హీరోయిన్ ఇలాంటి మార్పును డిమాండ్ చేయడం వల్ల భవిష్యత్తులో అందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

-------

## దురంధర్-2 ట్రైలర్ విడుదల

**19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం**

**టిక్కెట్ ధరలు పెంచకుండానే బుకింగ్స్**




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజయ్‌దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది.

మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. అంటే మార్చి 18వ తేదీ సాయంత్రం ఫస్ట్ షో నుంచే 'ధురంధర్2: ది రివెంజ్' మూవీని ప్రదర్శించబోతోంది. ఇప్పటికే బుక్‌మై షో, డిస్ట్రిక్ట్ యాప్‌ల ద్వారా టికెట్ బుకింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. హిందీతో పాటు, ఇతర దక్షిణాది భాషల్లో ఈ సినిమాను తీసుకొస్తున్నా.. పెయిడ్ ప్రీమియర్స్ వరకు హిందీలోనే బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ మల్టీప్లెక్స్‌లలో ఇప్పటికే టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా పెయిడ్ ప్రీమియర్స్‌కు టికెట్ ధర స్పెషల్‌గా ఉంటుంది. కానీ, 'ధురంధర్2' టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుకింగ్స్ మొదలైన నేపథ్యంలో సినిమా రన్‌టైమ్‌పైనా స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకూ సోషల్‌మీడియా వేదికగా జరిగిన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతూ 'ధురంధర్ 2: ది రివెంజ్' నిడివి 3 గంటల 55 నిమిషాలతో రానున్నట్లు బుక్‌మై షోలో చూపిస్తోంది. మొదటి భాగం 3 గంటలా 34 నిమిషాలతో పోలిస్తే చాలా ఎక్కువే. ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు నాలుగు గంటలపైనే ప్రేక్షకుడు థియేటర్‌లో ఉండాలి. గతేడాది కేవలం హిందీలోనే విడుదలైన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక 'ధురంధర్2'లో అనేక ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

## మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్న 'శ్రీనివాస మంగాపురం'



కీలక పాత్రలో సీనియర్ నటుడు మోహన్ బాబు అజయ్ భూపతి దర్శకత్వంలో భారీ అంచనాలు సూపర్ స్టార్ మహేశ్ బాబు అన్న కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకు హీరోగా పరిచయమవుతున్న చిత్రం... 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. తాజాగా తిరుపతిలో చేపట్టిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను చిత్రయూనిట్ విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో హీరో జయకృష్ణ, హీరోయిన్ రాషా తడాని, ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు సమాచారం. ఈ షెడ్యూల్ ముగియడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. భారీ నిర్మాణ విలువలతో, ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్ బాబు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ జయకృష్ణ ఎంట్రీ ఇస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే, ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ సినిమాతోనే టాలీవుడ్‌కు పరిచయమవుతుండటం మరో విశేషం. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు 'వెంకటప్పయ నాయుడు' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, జయకృష్ణ గుమ్మడి సినిమాటోగ్రఫీ, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అజయ్ భూపతి మార్క్ టేకింగ్, కొత్త జంట పరిచయంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## ఆస్కార్ వేదికపై మరోసారి ప్రియాంక .. ప్రజెంటర్‌గా అరుదైన గౌరవం



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ (ఆస్కార్) అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ప్రియాంక స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.

ఈ నెల 16న జరగనున్న 98వ అకాడమి పురస్కారాల వేడుకలో హాలీవుడ్ ప్రముఖులు రాబర్ట్ డౌనీ జూనియర్, విల్ ఆర్నెట్ వంటి వారితో కలిసి ప్రియాంక వేదికను పంచుకోనున్నారు. ఆమె ఆస్కార్ ప్రజెంటర్‌గా వ్యవహరించడం ఇది రెండోసారి. గతంలో 2016లోనూ ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఇటీవల 95వ ఆస్కార్ వేడుకల్లో 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటను దీపికా పదుకొణె ప్రపంచ వేదికపై పరిచయం చేయగా, ఇప్పుడు మరోసారి ఓ భారతీయ నటి అకాడమీ వేదికపై మెరవనుండటం విశేషం.



## 'భూమా దేవి' నా హృదయానికి దగ్గరైన పాత్ర: రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంతో ఉత్సాహంగా ఉన్న రష్మిక.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు-2025'లో ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. శనివారం వెలువడిన ఈ ఫలితాల్లో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలోని ఆమె అద్భుత నటనకు గాను ఈ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. నిజంగా కృతజ్ఞురాలిని. ఈ సినిమాలో నేను పోషించిన 'భూమా దేవి' పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన దర్శకుడు రాహుల్ రవీంద్రన్, గీతా ఆర్ట్స్ సంస్థ, నిర్మాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గౌరవం దక్కడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు రష్మిక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది తనకు ఎంతో విలువైనదని ఆమె వ్యాఖ్యానించారు.మరోవైపు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) చైర్మన్ దిల్ రాజు విలేకరుల సమావేశంలో ఈ అవార్డుల విజేతలను ప్రకటించారు. 'తండేల్' చిత్రంలో అద్భుత నటనకు గాను అక్కినేని నాగచైతన్య 'ఉత్తమ నటుడు' అవార్డును గెలుచుకున్నారు. ఇదే చిత్రం 'ఉత్తమ జాతీయ సమైక్యత' చిత్రంగా కూడా నిలిచింది. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు 'ఉత్తమ వినోదాత్మక చిత్రం' అవార్డు లభించింది. 'ది గర్ల్‌ఫ్రెండ్' విషయానికి వస్తే.. కాలేజీలో ప్రేమలో పడిన ఒక అమ్మాయిని, ఆమె ప్రియుడు ఎలా తన అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com